ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
గురువారం, 06 ఫిబ్రవరి 2025
సంపుటి: 16 సంచిక: 36
పేజీలు: 08 వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
WWW.SAKSHYAM.COM




## టెట్‌లో 42,384 మంది ఉత్తీర్ణత

**తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల**
**ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి**

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2024 ఫలితాలు ఫిబ్రవరి 5న వెలువడ్డాయి. విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఫలితాలను విడుదల చేశారు. టెట్ ఫలితాలను విడుదల చేసేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డొస్తుందని మొదట భావించినప్పటికీ..

మిగతా 2 లో..



## కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

**కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పికొట్టిన ప్రజలు**
**సర్వేచేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు**
**సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు**
**దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి**

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం

మిగతా 2 లో..

# ఈసారి భానుడి భగభగలే..



## అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

- ఫిబ్రవరిలోనే భగ్గుమంటున్న ఎండలు
- ఇప్పటికే 32డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- ఈనెలాఖరులో మరింతగా పెరిగే అవకాశం

**తెలంగాణలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఫిబ్రవరిలోనే వేసవిని తలపించేలా ఎండలు మండుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో తేమ శాతం తగ్గడంతో ఎండలు పెరిగాయని.. 32 నుంచి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపింది. హైదరాబాద్, నిజామాబాద్, హనుమకొండ, మెదక్ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యాయని వెల్లడించింది. మరో వారం రోజులపాటు ఈ ఉష్ణోగ్రతలు ఇలాగే కొనసాగుతాయని.. ఆ తర్వాత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.**

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): గత కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఏపీలో ఎండలతో ఉక్కపోత పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జనవరి చివరి వారం నుంచే మార్చి నెలాఖరులో ఉండే ఎండలను చూసి అప్పుడే వేసవి కాలం వచ్చేసిందా అంటూ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఫిబ్రవరి తొలి వారంలోనూ అధిక ఉష్ణోగ్రతలు చూసి.. ఇప్పుడే ఇలా ఉండే వేసవిలో తమ పరిస్థితి ఏంటని రాష్ట్ర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మార్చి నెల నుంచి వడగాల్పులు మొదలయ్యే అవకాశం ఉంది. అటు తెలంగాణలోనూ కొన్ని రోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉంది. హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు అప్పుడే 34 డిగ్రీల మేర నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ లో 37 డిగ్రీలు, భద్రాచలంలో 36.8, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో 36.4 డిగ్రీలు, నిజామాబాద్ లో 36 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో చలికాలంలోనూ ఎండ తీవ్రతకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మిగతా 2 లో..





# గొంగడి త్రిషకు ఘనంగా సన్మానం

## రూ కోటి నజరానా ప్రకటించిన సీఎం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 05) భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా



కలిశారు . ఈ సందర్భంగా ఐసీసీ అండర్ 19 టీ20 ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిషను ఆయన అభినందించారు. అనంతరం ఆమెకు రూ.కోటి నజరానా అందించారు.అండర్ 19 ప్రపంచ కప్ టీం లో మరో సభ్యురాలు ధృతి కేసరి టీం హెడ్ కోచ్ నౌషిన్ ట్రైనర్ శాలినికి రు.10 లక్షలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆశించారు. టీ20 వరల్డ్ కప్ టోర్నీ ఆరంభం



నుంచి ఆల్ రౌండ్ ప్రదర్శనలో త్రిష అదరగొట్టిందన్నారు .ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు,

ఫిబ్రవరి 12నుండి మినీ మేడారం జాతర 2 లో




# ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

## 17.03 లక్షల మంది రైతుల అకౌంట్లలోకి నిధులు

- రైతు పక్షపాతి ప్రభుత్వం
- ఇచ్చిన హామీలన్నీ సీఎం నిలబెట్టుకుంటున్నారు
- మొత్తం రూ.1126.54 కోట్ల నిధులు అందజేశాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): తెలంగాణ రైతన్నలకు రేవంత్‌రెడ్డి సర్కార్ శుభవార్త అందించింది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులను అన్నదాతల అకౌంట్లలో జమ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదు హామీల్లో కీలకమైన రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా రైతు భరోసా ఇవ్వలేదన్న విమర్శల నేపథ్యంలో గణతంత్ర దినోత్సవం కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసా నిధులు విడుదల చేశారు. నాటి నుంచి దశల వారీగా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారు. అందులో భాగంగానే

మిగతా 2 లో..



# న్యూఢిల్లీలో పగ్గాలు బీజేపీకే

## అన్ని సర్వేల్లోనూ బీజేపీకే మొగ్గు

- ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు
- రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్
- సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు
- క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు
- ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సమా పలువురు ప్రముఖులు
- 8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఈసీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(సాక్ష్యం): న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే

మిగతా 3 లో..



### కుంభమేళాకు పోటెత్తుతున్న

# భక్తజనం

- కుంభస్నానం దైవానుగ్రహం
- త్రివేణీ సంగమ స్నానంపై మోడీ
- పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి5(సాక్ష్యం): అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా

మిగతా 2 లో..

# బీసీ కులగణన సర్వే తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా రాహుల్ అబద్ధాలు
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ

మిగతా 3 లో..


# సంపాదకీయం

## సుప్రీం తీర్పుపైనే బీఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

## ఫిబ్రవరి 12నుండి మినీ మేడారం జాతర

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): సమ్మక్క సారక్క జాతర.. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర నిర్వహించడం ఆనవాయితీ%ా% కానీ క్రమక్రమంగా మినీ జాతర కూడా భక్తుల తాకిడి పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలోనే మినీ జాతర కూడా ప్రాశస్త్యంలోకి వచ్చింది.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో సమ్మక్క, సారక్క మినీ మేడారం జాతర నిర్వహించడానికి ఆదివాసి పూజారులు ముహూర్తం ఫిక్స్ చేశారు.. అయితే ఈ జాతర నిర్వహణకు వారం రోజుల ముందు ఆదివాసీల ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. బుధవారం మేడారంతో పాటు, అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఊరుకట్టు నిర్వహించారు.. ఆలయాలు శుద్ధిచేసి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజలు నిర్వహించడం ఒక సాంప్రదాయ వేడుక.. మినీ జాతరకు సరిగ్గా వారం రోజుల ముందు నిర్మించిన ఈ పూజ కార్యక్రమాల సందర్భంగా ఆదివాసీ పూజారులు మేడారం గ్రామంలోని సమ్మక్క ఆలయంలో పూజ నిర్వహించారు.. ఆలయం శుద్ధి చేసిన అనంతరం ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. అదే సమయంలో కన్నేపల్లిలోని సారలమ్మ ఆలయంలో, కొండాయిలోని గోవిందరాజు, ఆలయంలో పూనుగొండ్లని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా బయ్యక్కపేటలో సమ్మక్క పూజారులు గుడిమెలికి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజ నిర్వహించారు.. మరో వైపు నాయకపోడు పూజారులు ఘట్టమగుట్ట వద్ద ఎదురుపిల్ల వేడుక నిర్వహించారు.. అదే సమయంలో పొలిమేర దేవతలకు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు అంకురార్పణ చేశారు.. కాగా.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో జరిగే మినీ మేడారం జాతర కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.. దీంతోపాటు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు. కాగా.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో జరిగే మినీ మేడారం జాతర కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.. దీంతోపాటు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.



# ఈసారి భానుడి భగభగలే..

మొదటిపేజీ తరువాయి..

ఉష్ణోగ్రత సగటున ఒక డిగ్రీ మేర పెరిగితే మరణాలు 0.2 శాతం నుంచి 5.5 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. భూతాపం కారణంగా గత దశాబ్దం, 15 ఏళ్లలో పలుమార్లు ఎండలు రికార్డు సృష్టించాయి. 2010 నుంచి 2024 మధ్యకాలంలో అత్యంత వేడి సంవత్సరాలుగా పదేళ్లు రికార్డు నెలకొల్పాయంటే ఎండల తీవ్రత ఎలా పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అత్యంత వేడి దశాబ్దంగా 2015- 2024 నిలిచింది. అత్యంత వేడి సంవత్సరంగా 2024 రికార్డు సృష్టించిందని తెలిసిందే. ఈ ఏడాది సైతం భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ సంస్థ తెలపడంతో ప్రజలు టెన్షన్ పడుతున్నారు. మరోవైపు శీతాకాలంలో చలి తీవ్రత తగ్గిపోయి, అసాధారణ వేడి ఉంటుందని వాతావరణశాఖ చెబుతోంది. రానున్న రోజుల్లో వేడిని తట్టుకోలేని పరిస్థితి నెలకొంటుందని, కనుక ప్రజలకు చెట్ల పెంపకాన్ని సూచిస్తోంది. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలలో అసాధారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హెచ్చరించారు. చిరు జల్లులు కురిసే అవకాశం ఉండటంతో ఢిల్లీకి ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అసలే ఢిల్లీలో నేడు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఇళ్ల నుంచి బయటకు రానున్నారు. బాపట్ల, నందిగామ, కావలి, కర్నూలులో మంగళవారం భారీ ఉష్ణోగ్రతలు



నమోదయ్యాయి. వీటితో పాటు కాకినాడ, మచిలీపట్నం, తుని, నరసాపురం తదితర ప్రాంతాల్లో నిన్న ఒకేరోజు ఏకంగా 3 నుంచి 6 డిగ్రీలు మేర గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం కలవరపెడుతోంది. అసలే ఏపీలో పలు జిల్లాలకు తీర ప్రాంతం ఉండటంతో ఎండ వేడి కంటే, హ్యూమిడిటీ సమస్య అధికంగా ఉంటుందని తెలిసిందే. కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలోనూ ఫిబ్రవరి రెండో వారంలో 2 నుంచి 4 డిగ్రీలు మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఆ ప్రాంత ప్రజలను ఐఎండీ అలర్ట్ చేసింది.

# ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ





మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రైతుల అకౌంట్లలో భరోసా నిధులను అధికారులు జమ చేశారు. ఈ మేరకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా నిధుల వివరాలు వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 17.03 లక్షల మంది రైతుల అకౌంట్లలో నిధులు జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం రూ.1126.54 కోట్ల నిధులు రైతులకు అందజేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకుంటున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతు రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు.అలాగే రైతుబంధుకు రూ.7,625 కోట్లు, రైతు బీమాకు రూ.3000 కోట్లు కేటాయించామని వెల్లడించారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా రూ.14,893 కోట్లతో 20 లక్షల11 వేల954 మెట్రిక్ టన్నుల పత్తిని మద్దతు ధరకు సేకరించినట్లు మంత్రి తెలిపారు.ఖరీఫ్‌లో రికార్డుస్థాయిలో వరి దిగుబడి వచ్చిందని....బోనస్ చెల్లించి మరీ సన్న వడ్లు కొనుగోలు చేసినట్లు తుమ్మల వెల్లడించారు. రబీ పంటకు సైతం సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. పసుపు, మిరప పంటలకు మద్దతు ధర నిర్ణయించడానికి కేంద్రప్రభుత్వానికి విజప్తులు చేసినట్లు తెలిపారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ అందజేస్తున్నామన్న మంత్రి... విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. ఎరువుల కోసం కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వాని మొద్దీ ప్రాధాన్యత రైతేనని ఆయన మరోసారి నొక్కి చెప్పారు. చాలా రోజులుగా ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులు అకౌంట్లలోపడటంతో రైతుల ఆనందానికి అవధుల్లేవ్. సరిగ్గా రబీ పంటకు పెట్టుబడుల సమయం కావడంతో చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక వడ్డీకి డబ్బులు తీసుకొచ్చి పంట సాగు చేస్తున్నారు. కొంతమంది రైతులకు అప్పు కూడా పుట్టక దిగాలుగా ఉన్న సమయంలో రాష్ట్రప్రభుత్వం చల్లని కబురు అందించింది. అకౌంట్లలో జమ చేసిన సొమ్ముతో ఎరువులు,పురుగు మందులు తీసుకోవడంతోపాటు...వడ్డీకి తీసుకొచ్చిన అప్పులు చెల్లించుకుంటామని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాస్త ఆలస్యమైనప్పటికీ...సరైన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి భరోసా నిధులిచ్చి ఆదుకున్నారన్నారు.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోదీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోదీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్ధనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ



ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు. ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# తప్పల తడకగా బిసి కులగణన సర్వే
## సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనపై ప్రవేశపెట్టిన నివేదిక తప్పుల తడకగా ఉందని.. పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారన్నారు. ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడిందని విమర్శించారు. బీసీల లెక్కలను తగ్గించి చూపించారని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు అని అప్పుడు కేసీఆర్ చెప్పారని.. ఇప్పుడు బీసీలను 42 శాతానికి తగ్గించారన్నారు. లేస్తే రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతారని.. కనీసం అవగాహన ఉండాలన్నారు. 10 శాతం ముస్లిం బీసీలు, 36 శాతం హిందూ బీసీలు అని పెట్టారని.. ఇది ఒక భారీ కుట్ర అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే అని.. ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారన్నారు. బీఆర్ఎస్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగడం కాదని..చదివితే రాజ్యాంగంలో ఏం ఉందో తెలుస్తుందని వ్యాఖ్యలు చేశారు.

## టెట్‌లో 42,384 మంది ఉత్తీర్ణత


మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే పరీక్ష పూర్తయినందున ఎలాంటి అడ్డంకులు లేవని భావించిన విద్యాశాఖ ఫలితాలను ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ జర్నల్ నెంబరు లేదా హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ, పరీక్ష పేపరు వివరాలు నమోదుచేసి ఫలితాలు చూసుకోవచ్చు. రాష్ట్రంలో జనవరి 2 నుంచి జనవరి 20 వరకు 20 సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,35,82 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 42,384 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. టెట్ ఫలితాల్లో 31.21 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. పేపర్-1లో 69, 476 మంది అభ్యర్థులకుగాను 41,327 మంది క్వాలిఫై అయ్యారు. ఇక పేపర్-2లో మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో 69,390 మంది పరీక్షకు హాజరుకాగా.. 23,755 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. సోషల్ స్టడీస్ పేపర్‌లో 66,412 మందికిగాను.. 18,629 మంది అర్హత సాధించారు. మొత్తానికి పేపర్-1, పేపర్-2 రెండూ కలిపి 1,35,802 మంది పరీక్షలకు హాజరుకాగా.. 42,384 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణలో టెట్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ కీని విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్లు, సబ్జెక్టులవారీగా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్సర్ కీని అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయి. టెట్ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ జనవరి 24న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి జనవరి 25 నుంచి 27న సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించింది. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.

## కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా , 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు.



గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే ప్రక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## బీసీ కులగణన సర్వే తప్పుల తడక



మొదటిపేజీ తరువాయి..

వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిబద్ధత నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో అది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలను కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్ష్యాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌కి లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మాటిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాల ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

## హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

### 12వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్షం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకు అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొడిగిస్తూ ఈనెల 12 వరకు అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్‌తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మొదట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్లను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయొద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

## ఐటీ చెల్లింపుదారులకు రేషన్ కట్

### ప్రక్షాళన దిశగా కేంద్రం అడుగులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(సాక్షం): ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన లబ్ధిదారుల్లో అనర్హులను గుర్తించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారుల వివరాలను ఆహార మంత్రిత్వ శాఖతో ఐటీ విభాగం పంచుకోనుంది. తద్వారా పీడీఎస్ వ్యవస్థ ప్రక్షాళన చేపట్టే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చెల్లించని వారికి పీఎంజీకేఏవై కింద పేద కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత రేషన్ అందిస్తున్న విషయం తెలిసిందే. 2024 జనవరి 1 నుంచి ఐదేళ్ల పాటు ఉచితంగా ఆహారధాన్యాలు అందించేందుకు కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.1.97 లక్షల కోట్లు వెచ్చించనుంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి తాజా బడ్జెట్‌లో రూ.2.03 లక్షల కోట్లను ప్రతిపాదించింది. దేశంలో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇందులో కొందరు అనర్హులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఏరివేతకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తాజాగా ఓ ఆఫీసు ఆర్డర్‌ను జారీ చేసింది. ఇందులో భాగంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ (సిస్టమ్స్).. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆహార, ప్రజా పంపిణీ విభాగం జాయింట్ సెక్రటరీతో సమాచారాన్ని పంచుకోనుంది. ఆధార్, పాన్, మదింపు సంవత్సరం వివరాలను సమర్పిస్తే.. నిర్దిష్ట మొత్తం కంటే ఆదాయం కలిగిన వారు ఉన్నవారి డేటాను డీజీటీ సిస్టమ్స్ అందిస్తుంది. అనర్హుల వివరాల గుర్తింపులో ఈ డేటా కీలకం కానుంది. ఈ గుర్తింపు పూర్తయ్యాక కేంద్రం తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

## న్యూఢిల్లీలో పగ్గాలు బీజేపీకే

మొదటిపేజీ తరువాయి..

మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది. కానీ చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51–60, ఆప్ 10–19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్టాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తెలిపాయింది. దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం



ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీస్

### కాంగ్రెస్ నాయకత్వంపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు
### సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధమైన కాంగ్రెస్

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ మల్లన్న తిరుగుబాటు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. కొన్ని సామాజికవర్గాలపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతోంది. కులగణన నివేదికకు ఆయన నిప్పు పెట్టడంతో దుమారం రేగింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలన్న



డిమాండ్ ప్రారంభమయింది. కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వివరణ ఇచ్చిన వెంటనే ఆయనపై సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సంకేతాలు పంపుతోంది. అయితే తనకు నోటీసులు జారీ చేయడంపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని.. బీసీలను బయటకు పంపుతారా అని ఆయన ప్రశ్నించారు. తనను సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ పార్టీని బీసీలు పండబెట్టి తొక్కుతారని హెచ్చరించారు.షోకాజ్ నో టీసులు జారీ చేసినా ఆయన ఇలా మాట్లాడుతూండటంతో కాంగ్రెస్ హైకమాండ్ ఇక చర్యలు తీసుకోక తప్పని పరిస్థితుల్లో పడింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఉండి ఇష్టం వచ్చినట్లుగా ముఖ్యమంత్రిని, సొంత ప్రభుత్వాన్ని, సొంత పార్టీని విమర్శిస్తున్నారు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ . ఇటీవల బీసీ వర్గాల సమావేశాలు పెట్టుకుంటూ కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారు. మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ గర్జన సభలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆఖరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని మల్లన్న జోస్యం చెప్పారు. వరంగల్ బీసీ సభకు ఆయన హెలికాప్టర్ లో హాజరయ్యారు. అక్కడ ఘోరమైన బాషతో విరుచుకుపడ్డారు. రెడ్లు, వెలమలు అసలు తెలంగాణ వారే కాదన్నారు. ఇతర కులాల్ని టార్గెట్ చేసి ఆయన ఘాటు భాషను వాడారు. ఈ ఒక్క విషయంలోనే కాదు.. కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ ప్రకటించింది. అయితే తీన్మార్ మల్లన్న వ్యతిరేకించారు. బీసీ సంఘాల ఓట్లు అడగకుండా నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని కాంగ్రెస్ కు సవాల్ విసిరారు. బీసీల ఓట్లు మాకు వద్దని చెప్పే దమ్ము రెడ్లకు ఉందా అని ప్రశ్నించారు. అంతకు ముందు గ్రూప్ వన్ విషయంలోనూ ప్రభుత్వాన్ని విమర్శించారు. కులగణన రిపోర్టుపై ఘోరమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోంది. తీన్మార్ మల్లన్నకు సీఎం కావాలన్న లక్ష్యం ఉంది. అందుకే తాను బీసీ కావడమే ప్లస్ పాయింట్ గా పెట్టుకున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆయనను భరిస్తే కాంగ్రెస్ పార్టీకే నష్టమని అగ్రనేతలు భావిస్తున్నారు.

## ఎల్బీనగర్‌లో ప్రమాదం

### సెల్లార్ తవ్వుతుండగా పైనుంచి పడ్డ మట్టిదిబ్బలు
### అక్కడికక్కడే ముగ్గురి మృతి
### మృతులంతా బిహార్ వాసులుగా గుర్తింపు

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): నగరంలోని ఎల్బీనగర్‌లో సెల్లార్ తవ్వకాల్లో అపశృతి చోటు చేసుకుంది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కుప్పకూలాయి. ఈ క్రమంలో మట్టిదిబ్బలు పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టిదిబ్బల కింద నుంచి మూడు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే రెండు గంటల పాటు శ్రమించిన తర్వాత అతికష్టం మీద మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతి చెందిన ముగ్గురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు వీరయ్య, వాసు, రాములుగా తెలుస్తోంది. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఒక్కసారిగా సెల్లార్‌లో మట్టిదిబ్బలు కూలి పెద్ద శబ్ధం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతుల్లో ఇద్దరు తండ్రీ, కొడుకులు ఉన్నట్లు గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో పనిచేసే ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. అయితే సెల్లార్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో జీహెచ్‌ఎంసీ నిబంధనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెల్లార్ తవ్వే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలంగా ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో పెద్ద ఎత్తున సెల్లార్ కోసం తవ్వకాలు చేపట్టారు. రాత్రి సమయంలో పెద్ద ఎత్తున పేలుళ్లు జరుపుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోని పరిస్థితి. ఈ సెల్లార్లన్నీ కూడా 40 అడుగుల లోతులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున సెల్లార్ల తవ్వకం చేస్తున్నప్పటికీ కూడా జీహెచ్‌ఎంసీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించారని.. జీహెచ్‌ఎంసీ అధికారులు పర్మిషన్లు ఇవ్వడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.




यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
भारत सरकार का उपक्रम A Government of India Undertaking

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, హైదరాబాద్,
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500001
ఇమెయిల్: ubin0812048@unionbankofindia.bank,
మొబైల్: 7045811220, 8511511370

**SARFAESI చట్టం, 2002 కింద ఇ-వేలం అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(6) & రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ వేలం అమ్మకపు నోటీసు.**

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తిని రికవరీ కోసం **31.12.2024 నాటికి రూ. 34,93,37,994.97 తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు 28-02-2025న శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది"** ప్రాతిపదికన విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇవ్వబడుతోంది. **(21.02.2022 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం, 14.02.2022 నాటికి బకాయిలు రూ.24,86,03,896.99 (రూపాయలు ఇరవై నాలుగు కోట్ల ఎనభై ఆరు లక్షల మూడు వేల ఎనిమిది వందల తొంభై ఆరు మరియు తొంభై తొమ్మిది పైసలు మాత్రమే) వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో సహ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** రుణగ్రహీత నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు : మెస్సర్స్ అన్నపూర్ణ కల్పన వేర్‌హౌసింగ్ దాని భాగస్వాములు శ్రీమతి మద్దిపట్ల కల్పన ప్రసాద్ మరియు శ్రీమతి రాతకొండ సరళ దేవి ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు చిరునామా: ప్లాట్ నెం. 40, 41 3వ అంతస్తు, వెంచరీస్ట్ ప్లాజా రోడ్ నెం.2, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500032. మెస్సర్స్ అన్నపూర్ణ సరస్వతి వేర్‌హౌసింగ్ ఎంటర్‌ప్రైజెస్ దాని భాగస్వాములు శ్రీమతి గాలి సరస్వతి మరియు శ్రీమతి రాటకొండ సరళా దేవి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చిరునామా: ప్లాట్ నెం. 40, 41 3వ అంతస్తు, వెంచరీస్ట్ ప్లాజా రోడ్ నెం.2, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ- 500032. డైరెక్టర్లు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు/తనఖాదారులు: 1. శ్రీమతి మద్దిపట్ల కల్పనా ప్రసాద్. చిరునామా 1- R/o H/no.8-2-309/12, D1 ట్రెండ్‌సెట్‌విల్లే రోడ్ నెం.3, పోలీస్ స్టేషన్ బంజారా హిల్స్ ఖైరతాబాద్, హైదరాబాద్-500034.చిరునామా2- R/o విల్లా నెం. 62 63 NSL ఓరియన్ విల్లాస్, రాయదుర్గం, రాయదుర్గం పోలీస్ స్టేషన్ పక్కన, శేరిలింగంపల్లి హైదరాబాద్-500032. 2. శ్రీమతి గాలి సరస్వతి చిరునామా1- ఇంటి నెం. 1-18, వెంకట్రామ పురం, రామచంద్రపురం కమ్మపల్లె, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్-517561, చిరునామా2- ఇంటి. నం: 252/A, రోడ్ నెం.12, ఎమ్మెల్యే కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 3.శ్రీ మద్దిపట్ల వంశీధర్ S/o M.V.R ప్రసాద్ చిరునామా: R/o విల్లా నం. 62 63 NSL ఓరియన్ విల్లాస్, రాయదుర్గం పోలీస్ స్టేషన్ పక్కన, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500032. 4.శ్రీమతి. రాటకొండ సరళా దేవి చిరునామా1-R/o H/o 8-2-682/1, 5వ అంతస్తు, ఓరిస్ రోడ్ నెం.12 ల్యాండ్‌మార్క్ బిల్డింగ్ పక్కన , బంజారా హిల్స్, హైదరాబాద్ తెలంగాణ-500034. చిరునామా2- R/o విల్లా నం. 62 63 NSL ఓరియన్ విల్లాస్, రాయదుర్గం పోలీస్ స్టేషన్ పక్కన, శేరిలింగంపల్లి హైదరాబాద్-500032. 5. M/s OSR ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ (కార్పొరేట్ గ్యారెంటర్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మద్దిపట్ల వంశీధర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు, చిరునామా: ప్లాట్ నెం. 40, 41 3వ అంతస్తు, వెంచరీస్ట్ ప్లాజా రోడ్ నెం.2, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500032. 6.M/s అన్నపూర్ణ లాజిస్టిక్స్ (APSWC నుండి భూ యజమాని మరియు కాంట్రాక్ట్ అవార్డీగా హామీ) శ్రీమతి మద్దిపట్ల కల్పనా ప్రసాద్, శ్రీమతి గాలి సరస్వతి, శ్రీమతి మద్దిపట్ల వంశీధర్ మరియు శ్రీమతి రాటకొండ సరళ దేవి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చిరునామా: ప్లాట్ నెం. 40, 41 3వ అంతస్తు, వెంచరీస్ట్, రోడ్ నెం.2, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్ తెలంగాణ-500032.

**వేలం వేయవలసిన ఆస్తుల వివరణ, రిజర్వ్ ధర, EMD, వేలం తేదీ మరియు సమయం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.**

I) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లాలోని వీరవాసరం గ్రామం & మండలంలో Sy నెం. 588, 590, 591, 594లో డోర్ నెం. 5-183/D దగ్గర Ac 8.17 ¾ సెంట్లు లేదా 39579.1 చదరపు గజాల విస్తీర్ణంలో Ac 5.48 ½ సెంట్లు లేదా 26547.4 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 2 బిట్స్ భూమి మరియు Ac 2.69 ¼ సెంట్లు లేదా 13031.7 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న క్రింద పూర్తిగా వివరించబడింది ఉన్న భూమిపై యాజమాన్యం మరియు ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్ మరియు లీజు హక్కులతో పాటు నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులు యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్. M/s అన్నపూర్ణ లాజిస్టిక్స్ కు చెందినది మరియు మెస్సర్స్ అన్నపూర్ణ సరస్వతి వేర్‌హౌసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌తో లీజుహోల్డ్ హక్కులు:

**బిట్ నంబర్ 1 Ac 5.48 ½ సెంట్లు లేదా 26547.4 చదరపు గజాలు**

1. Sy. నెం. 588/3B లో ఎకరం 0.15 సెంట్లు Sy. నెం. 588/4 లో ఎకరం 0.15 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమి, మొత్తం విస్తీర్ణం ఎకరం 0.30 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్, మరియు సరిహద్దులు: ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: హక్కుదారు భూమి, తూర్పు: హక్కుదారు భూమి, పశ్చిమం: షేక్ మస్తా సాహెబ్ భూమి.
2. ఎ) Sy. నం. 591/2 లో ఎకరం 0.18 సెంట్ల మొత్తం భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్: ఉత్తరం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, దక్షిణం: రంగరాజు భూమి, తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి
   బి) Sy. నం. 591/2 లో ఎకరం 0.50 సెంట్ల మొత్తం భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్: ఉత్తరం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి
   సి) Sy. నెం. 590/1లో ఎకరం 1.93 సెంట్లు, Sy. నెం. 590/2లో ఎకరం 0.25 సెంట్లు, Sy. నెం. 588/3Aలో ఎకరం 0.16 సెంట్లు, Sy. నెం. 588/3Bలో ఎకరం 0.08 సెంట్లు, మొత్తం ఎకరాలు 2.42 సెంట్లు మరియు సరిహద్దులు: ఉత్తరం: కానూరి చిన్నపాల స్వామి భూమి మరియు రైల్వే భూమిలో కొంత భాగం: దక్షిణం: శ్మశానవాటిక తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ మరియు షేక్ మస్తా సాహెబ్ భూమి.
3. Sy. నెం. 590/3లో ఎకరం 0.74 సెంట్లలోని ఎకరం 0.50 సెంట్లు ఉన్న మొత్తం భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు వీటి సరిహద్దులు: ఉత్తరం: కె. చిన్నప్పల స్వామి భూమిలో కొంత భాగం, దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమిబీ పశ్చిమం: గాలి సరస్వతి భూమి
4. Sy. నెం. 0.17 సెంట్ల మొత్తం భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్. 590/3 మరియు సరిహద్దులు: ఉత్తరం: కె. చిన్నప్పల స్వామి భూమి, దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, పశ్చిమం: గాలి సరస్వతి భూమి
5. Sy. నెం. 594/1లో ఎకరం 0.96 సెంట్లు Sy. నెం. 594/2లో ఎకరం 0.20 సెంట్లు భూమి, మొత్తం ఎకరం 1.16 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్, మరియు సరిహద్దులు: ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి
6. Sy. నెం. 594/1లో 0.25 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు దీని సరిహద్దు: ఉత్తరం:రైల్వే భూమి, దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి, పశ్చిమం: కె. చిన్నప్పల స్వామి భూమి.

**బిట్ నంబర్ 2 విస్తీర్ణంలో ఉన్న ఎకరం 2.69 ¼ సెంట్లు లేదా 13031.7 చదరపు గజాలు**

Sy. నం. 588/2B లో ఎకరం 0.31 సెంట్లు, Sy నం. 588/3A లో ఎకరం 0.43 సెంట్లు, Sy నం. 588/3C లో ఎకరం 0.20 సెంట్లు, Sy నం. 588/5 లో ఎకరం 0.20 సెంట్లు, Sy నం. 588/4 లో ఎకరం 0.13 ¼ సెంట్లు, Sy నం. 588/4 లో ఎకరం 0.12 సెంట్లు, Sy నం. 588/4 లో ఎకరం 0.32 సెంట్లు. Sy 588/3B, సై నం. 588/3C లో ఎకరం 0.01 సెంట్లు, Sy నం. 588/4 లో ఎకరం 0.13 సెంట్లు, Sy నం. 588/5 లో ఎకరం 0.04 సెంట్లు భూమి, Sy నం. 588/1 లో ఎకరం 0.24 సెంట్లు , Sy నం. 588/2A లో ఎకరం 0.46 సెంట్లు, Sy నం. 588/2B లో ఎకరం 0.02 సెంట్లు, Sy నం. 588/6 లో ఎకరం 0.08 సెంట్లు, మొత్తం కొలతలు కలిగిన ఎకరాలు 2.69 ¼ సెంట్లు మరియు సరిహద్దులు: ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: సై నం. 587 (ప్రభుత్వ భూమి) తూర్పు: Sy నం. 590 మరియు 1719, పశ్చిమం: పుంత బోడి మరియు రోడ్డు.

II) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాలోని వీరవాసరం గ్రామం & మండలంలో ఉన్న మరియు Sy నం. 1721, 1722, 590, 591, 593, 594, 595, 596, 598లో ఉన్న 10.45 సెంట్ల భూమిపై లీజు హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్, మెస్సర్స్ అన్నపూర్ణ లాజిస్టిక్స్‌కు చెందినది మరియు Ms. అన్నపూర్ణ కల్పన వేర్‌హౌసింగ్ ఎంటర్‌ప్రైజెస్‌తో లీజు హక్కులతో.

1. Sy నం. 1721లో ఎకరం 0.08 సెంట్ల భూమిపై లీజు హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్: ఉత్తరం: రైల్వే భూమిబీ దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 598 భాగం భూమి, తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 1722లో భాగం మరియు రైల్వే భూమిలో పార్ట్ పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 596 పార్ట్ భూమి
2. Sy నం. 1722లో ఎకరం 0.12 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మొత్తం మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: గోనమండ లాజర్ భూమి తూర్పు: రోడ్డు, పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 1721 భూమి
3. Sy నం. 598లో మొత్తం ఎకరం 0.83 సెంట్లు ఎకరంలో 5.75 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మొత్తం మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 1721 దక్షిణం: కె. బాపిరాజు భూమి Sy నం. 598 భాగం తూర్పు: గోనమండ లాజర్ భూమి, పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 596 భాగం భూమి
4. Sy నం. 596లో ఎకరం 4.70 సెంట్లలోని 2.70 సెంట్లు భూమిపై లీజు హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ ఉన్నాయి మరియు వీటి సరిహద్దులు: ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: కె. కృష్ణంరాజు మరియు ఇతరుల భూమి Sy నం. 596 భాగం తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 598 భాగం భూమి పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 595 భాగం భూమి
5. Sy నం. 595లో ఎకరం 3.79 సెంట్లు లో 2.41 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మొత్తం మరియు వీటికి సరిహద్దులుగా ఉన్నాయి: ఉత్తరం: రైల్వే భూమి దక్షిణం: కె. కృష్ణంరాజు మరియు ఇతరుల భూమి Sy నం. 595 భాగం భూమి తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 596 భాగం భూమి పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 594 మరియు 593-భాగాల భూములు
6. Sy నం. 593లో ఎకరంలో 1.36 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు వీటికి సరిహద్దులుగా: ఉత్తరం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 594 భాగం భూమి దక్షిణం: కట్ట తిరుపతి రావు, కట్ట పీర్లు మరియు కె. రంగ రాజు భూమి Sy నం. 593 భాగం తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 595 భాగం భూమి పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 591 భాగం భూమి
7. Sy నం. 594లో ఎకరంలో 1.36 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 2.77 సెంట్లు భూమిపై లీజు హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు వీటి సరిహద్దులు: ఉత్తరం: రైల్వే భూమి దక్షిణం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 593 మరియు 591-భాగాల భూములు తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 595 భాగం భూమి పశ్చిమం: Sy నం. 1719 కానూరి చిన్నప్పల స్వామి
8. Sy నం. 591లో ఎకరంలో 1.52 సెంట్లు 3.78 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మొత్తం ఉన్నాయి మరియు వీటికి సరిహద్దులుగా ఉన్నాయి: ఉత్తరం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 594 భాగం దక్షిణం: కె. రంగరాజు మరియు గాలి సరస్వతి భూమి Sy నం. 591 భాగం భూములు తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 593 భాగం పశ్చిమం: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నం. 590 భాగం
9. Sy నం. 590లో ఎకరంలో 0.07 సెంట్లు ఎకరంలో 1.24 సెంట్లు భూమిపై లీజుహోల్డ్ హక్కులతో నిర్మించిన/నిర్మించబోయే భవనాలు/షెడ్‌లు/గిడ్డంగులలోని మొత్తం భాగం మరియు పార్శిల్ మొత్తం మరియు వీటికి సరిహద్దులుగా : ఉత్తరం: Sy నం. 1719 కానూరి చిన్నప్పల స్వామి దక్షిణం: గాలి సరస్వతి భూమి Sy నెం. 590 భాగం భూమి తూర్పు: అన్నపూర్ణ లాజిస్టిక్స్ భూమి Sy నెం. 591 భాగం భూమి పశ్చిమం: కె. రంగరాజు భూమి Sy నెం. 591 భాగం భూమి.

**E-వేలం తేదీ మరియు సమయం: 28-02-2025, శుక్రవారం మధ్యాహ్నం 12.00 నుండి సాయంత్రం 5.00 వరకు**
**రిజర్వ్ ధర: రూ.39,65,00,000.00 (రూపాయలు ముప్పై తొమ్మిది కోట్ల అరవై ఐదు లక్షలు మాత్రమే)**
**చెల్లించవలసిన EMD: పైన పేర్కొన్న రిజర్వ్ ధరలో 10%**

బిడ్డింగ్ విషయంలో బిడ్ ఇంక్రిమెంట్ రూ. 39,65,000/- కంటే తక్కువగా ఉండకూడదు, ఇది అత్యధిక బిడ్ మొత్తం లేదా తక్షణ మునుపటి బిడ్ కంటే ఎక్కువగా ఉండాలి, ఎందుకంటే మల్టిపుల్ ఇంక్రిమెంట్ విలువ రూ. 39,65,000/-తో ఉండవచ్చు.
**స్థిరముగా, ఆస్తి/ఆస్తుల మొదటి బిడ్ రిజర్వ్ ధర + ఒక ఇంక్రిమెంట్ అవుతుంది. ఈ అమౌంట్ బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి కనీస బిడ్ అమౌంట్ అవుతుంది.**
వేలం గడువు ప్రకారం వేలం ముగిసే సమయానికి ముందు EMDని డిపాజిట్ చేసి, EMD మొత్తాన్ని ప్రాపర్టీ ID తో లింక్/మ్యాప్ చేయాలి. ఏదైనా సాంకేతిక లోపాన్ని నివారించడానికి ముందుగానే ప్రాపర్టీ ID తో EMD మొత్తాన్ని డిపాజిట్ చేసి లింక్/మ్యాప్ చేయడం మంచిది.
**సందేహాల కోసం సంప్రదించండి నంబర్: 8291220220 & ఇమెయిల్ ID support.BAANKNET@psballiance.com. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం https://baanknet.com హోమ్ పేజీలో అందించిన కొనుగోలుదారు మాన్యువల్ లింక్‌ను సందర్శించండి. వేలం సంబంధిత ప్రశ్నల కోసం ubin0812048@unionbankofindia.bank కు ఈ-మెయిల్ చేయండి లేదా సీనియర్ మేనేజర్ 8511511370, అధీకృత అధికారి 7045811220 కు సంప్రదించండి.**
**EMD మొత్తాన్ని సమర్పించడానికి చివరి తేదీ ఇ-వేలం ప్రారంభం లేదా అంతకు ముందు.**
**బిడ్లు సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం బిడ్డర్లు https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx వెబ్‌సైట్‌లను సందర్శించాలని సూచించారు. ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత విజయవంతమైన బిడ్డర్‌కు ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.**
పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్ పోర్టల్/వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నంబర్ మరియు చెల్లుబాటు అయ్యే ఇమెయిల్-ఐడిని ఉపయోగించి https://baanknet.com (వెబ్‌సైట్ హోమ్ పేజీలో అందించబడిన కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ లింక్) ద్వారా నమోదు చేసుకోవాలి. ఆసక్తిగల బిడ్డర్లు / కొనుగోలుదారులు KYC పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయాలి. ఆసక్తిగల బిడ్డర్లు / కొనుగోలుదారులు వెబ్‌సైట్ హోమ్ పేజీలో అందించబడిన కొనుగోలుదారు మాన్యువల్ ద్వారా మార్గనిర్దేశం చేయబడతారు..

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమం 8(6) / నియమం 9(1) కింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు**
**దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 రూల్ 8(6) / రూల్ 9(1) కింద పేర్కొన్న రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు నోటీసుగా కూడా పరిగణించవచ్చు.**

ప్రదేశం: హైదరాబాద్
తేది: 04.02.2025

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పెండింగ్ వేతనాలు చెల్లించండి



నారాయణఖేడ్, ఫిబ్రవరి 5(సాక్ష్యంన్యూస్): ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బందికి నాలుగు నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటిసి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రమేష్ కి ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రాజ్యం వినతి పత్రం అందించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ హౌస్ కీపింగ్ పేషెంట్ కేర్ సిబ్బందికి నాలుగు నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బంది ఎదురుకుంటున్నారు. వీరందరికీ వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరడం జరిగింది . ఈ సందర్భంగా కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని లేనియెడల నేటి నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకు లు చిరంజీవి, ఆనంద్, భాగయ్య, అశోక్, కార్మికులు భారతి, ఎలీషా, సుజాత, లక్ష్మి, యశోద, కవిత, ప్రార మ్మ, రాములు, బాలమ్మ, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యకు పరిష్కారం



దేవరకొండ, చందంపేట: ఫిబ్రవరి 5 (సాక్ష్యం) చందంపేట మండలం గన్నర్ల పెల్లి ధర్మ తండా చెందిన పలువురు రైతులు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈరోజు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కలిసి వివరించారు పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్ సంబంధిత అధికారులకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కాయితి నారాయణరెడ్డి, రామావ త్ పుల్య, హనుమంతు, బద్రు, రాజు, దశరథ, తిరుప తి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 05); మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ మానవత్వాన్ని చాటుకుంది . వివరాల్లోకెళ్తే బుధవారం విప్పల గుంపు గ్రామంలో ఎంఈఓ కొమరం నాగయ్య, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు తోలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఐదో తరగతి చదువుతూ నవోదయ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేశారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నవోదయ స్టడీ మెటీరియల్ అందజేస్తున్న మహర్షి స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశంతో స్టడీ మెటీరియల్ అందజేయడం గొప్ప విషయమన్నారు. స్టడీ మెటీరియల్ ను కిష్టాపురం, కొత్తూరు, అమరవరం ప్రాథమిక పాఠశాలల్లో సైతం అందజేశారు.

అనంతరం శ్రీనివాసరావును ఎంఈఓ, ఇతర ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాంగో పాల్, డిఆర్పీలు శ్రీకాంత్, రాజేష్, ప్రధానో పాధ్యా యులు వెంకటేష్, లచ్చు, జమ మూర్తి, ప్రశాం త్, ఉపా ధ్యాయులు, సిఆర్పిలు పాపారావు, సాంబ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలి



డాక్టర్ దుర్గా భవాని

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 05): ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలిపారు. బుధవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల పోతిరెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆమె సందర్శించి,టీకా ఏ మోతాదులో వేస్తున్నారో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు బిడ్డల ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు , తదితరులు, పాల్గొన్నారు.

## ఉద్యోగుల కోసం పిఆర్సి అమలు చేయాలి: డిటిఎఫ్



(నందిపేట, ) రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి 30% ఫిట్మెంట్‌తో అమలు చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతు శంతన్ డిమాండ్ చేశారు.బుధవారం నందిపేట మండలంలోని పలు పాఠశాలలు సందర్శించిన ఆయన, గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ఒమాజి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, జిల్లా ఉపా ధ్యక్షుడు రాసరి పెంటన్న ఎఫ్ఏసీ ఎంఈఓల నియా మ కాన్ని రద్దు చేసి రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం డి టి ఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.



# కళ్యాణం... కమనీయం

* శ్రీ శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవం
* కన్నుల పండుగ స్వామి కళ్యాణం
* కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే :వేముల వీరేశం
* పట్టు వస్త్రాలు సమర్పించిన బ్రహ్మోత్సవాల దేవాదాయ ప్రత్యేక అధికారి: కృష్ణ
* శివనామ స్మరణతో మారుమోగిన చెర్వుగట్టు మాడ వీధులు



నార్కట్ పల్లి ఫిబ్రవరి 05( సాక్ష్యం); త్రేతాయుగంలో వెలసి జగత్ విద్యాదిగాంచి సమస్త ప్రజలకి ఇలవేల్పుగా ఉండి సమస్త కోరికలు తీరుస్తున్నటువంటి శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణం రథసప్తమి రోజు జరగడం ఇక్కడ విశేషం ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో రథసప్తమి పురస్కరించుకొని ఇక్ష్యాద్రి క్షేత్రంలో శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని గురువారం వేకువజామునే వేదమంత్రోచ్ఛారణల మధ్య మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో పలు రకాల పుష్పాలతో స్వామివారికి అలంకరణ చేసి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వృషభ వాహనంపై ఆలయ పురవీధుల గుండా అశేష భక్తజన సంద్రం వీక్షిస్తుండగా ఊరేగింపుగా కళ్యాణ మండపం లో ఆసీనులుగా చేసి మాఘశుద్ధ సప్తమి గడియాలలో స్వామి కళ్యాణ తంతును పూర్తి చేయడం జరిగింది.స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను దేవాదాయ శాఖ బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి కృష్ణ సమర్పించారు. స్వామివారి కల్యాణ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామికి తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ శ్రీశైలం గా పిలవబడుతున్న చెరువుగట్టు జడల పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొనడం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నాననీ అలాగే యావత్ నల్లగొండ జిల్లా ప్రజలకు మంచి జరగాలని ముఖ్య





మంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జిల్లా ను నియోజకవర్గంను అభివృద్ధి చేయడానికి భగవంతుడు మరింత శక్తి కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాని అన్నారు.స్వామి వారి కల్యాణానికి తలంబ్రాలు సమర్పించేందుకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు.దీంతో శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగాయి భక్తుల కొంగుబంగారమైన స్వామి వారి కల్యాణాన్ని తిలకించి వారు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు,పాలక వర్గ సభ్యులు భక్తులకు అన్ని వసతులు కల్పించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన వెయ్యి మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుండి ఈ నెల 9 వరకు కొనసాగనున్నాయి ఈనెల 6న అగ్నిగుండాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్ రెడ్డి,ఎమ్మార్వో వెంకటేశ్వరరావు,దేవదాయ అసిస్టెంట్ కమిషనర్ కే భాస్కర్,డి.ఎస్.పి శివరాంరెడ్డి,దేవస్థాన ఈవో నవీన్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుమతి,సీఐ నాగరాజు,ఎస్ఐలు క్రాంతి,ధర్మ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,నాయకులు నేతకాని కృష్ణ,వడ్డే భూపాల్ రెడ్డి,ఎద్దులపూరి కృష్ణ,వడ్డేపల్లి శ్రీశైలం,రేగట్టే నరసింహారెడ్డి,రేగట్టే రాజశేఖర్ రెడ్డి,వారాల రమేష్,గడుసు శశిధర్ రెడ్డి, నవీన్ రెడ్డి,గణేష్,వేణు,శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,శ్రీకాంత్,మల్గా శంకర్, మందుల నరసింహ నార్కట్ పల్లి ఏపీజీవీ బ్యాంక్ అధికారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టుని సందర్శించిన ఎస్పీ



నార్కట్ పల్లి పిబ్రవరి 05 (సాక్ష్యం) చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి భద్రతా,బందోబస్తు నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట డి.ఎస్.పి కె శివరాం రెడ్డి, సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్ ఉన్నారు.

## తహసిల్దార్ కలిసిన రేషన్ డీలర్లు

ముప్కల్, సాక్ష్యం, ఫిబ్రవరి 5 : నూతనంగా బదిలీపై వచ్చినటువంటి తహసిల్దార్ కన్నజి గజానన్ ను మండల రేషన్ డీలర్లు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి తహసిల్దార్ కు పుష్పగుచ్ఛం సమర్పించి, మండల రేషన్ డీలర్ల అందరిని పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు శ్రీకాంత్, మండల రేషన్ డీలర్లు తిరుపతి, నర్సింగ్ దాస్, రాజేశ్వర్, రవి, కమలాకర్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ- సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



వసూళ్ల పురోగతిని
అడిగి తెలుసుకొని రికార్డుల పరిశీలన...

సాక్ష్యం న్యూస్. (వరంగల్ )05 ఫిబ్రవరి బల్దియా పరిధి కాశీబుగ్గ సర్కిల్ కు చెందిన పోచమ్మ మైదాన్ లో గల సి ఎస్ సి సెంటర్ (సర్కిల్-7) ఈ-సేవా కేంద్రం ను బుధవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రోజువారీ వసూళ్ల తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న పన్ను వసూళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బందికి తగు సూచనలు చేస్తూ రోజువారీ ట్రెజరీ సమర్పించిన కలెక్షన్ షీట్ నిర్వహణ తో పాటు సి ఎస్ సి సెంటర్ నెలవారీ కలెక్షన్ (వసూళ్ల) రికార్డు నిర్వహించాలని సమీపంలో గల సి ఎస్ సి కేంద్రాల్లో ఆస్తిపన్ను చెల్లించేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని, పన్నులు చెల్లించు కేంద్రాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పన్నులు సకాలం లో చెల్లించేలా కోరాలని వార్డు అధికారులు బిల్ కలెక్టర్ పన్నుల వసూళ్ల కోసం ముందస్తు ప్రణాళిక లు సిద్ధం చేసుకొని రంగంలోకి దిగాలని పెద్ద మొత్తం లో బకాయి లు ఉన్న సంస్థలను లక్ష్యం చేసుకొని వసూళ్లు చేయాలని పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని మార్చ్ 31 తో ఆర్థిక సం. ముగుస్తున్నందున ప్రతి వార్డు అధికారి బిల్ కలెక్టర్ రోజువారీ లక్ష్యాలను సాధించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కులలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

* బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే
* హార్టికల్చర్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష....




సాక్ష్యం న్యూస్ (వరంగల్ )05 ఫిబ్రవరి. పార్కులలో పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్, ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ఉన్న వివిధ పార్కులలో దెబ్బతిన్న జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులకు మరమ్మత్తులు, దెబ్బతిన్న లైటింగ్ ఏర్పాటు, నీటి సరఫరా పునరుద్ధరణ, నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో వాటి పురోగతి పై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. పార్క్ లలో లైటింగ్ పనుల పురరుద్ధరణ కు సంబంధించి 18 పార్కుల్లో చేపట్టిన లైటింగ్ మరమత్తులు ఈ ఈ ఎస్ ఎల్ లైట్ ల బిగింపు సంబంధిత ఫోటోలు పంపించాలని ఈ ఈ ని ఆదేశించారు. నగర పరిధిలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న మీడియన్ లలో ఉన్న మొక్కలపై దుమ్ము ధూళి పేరుకు పోయి ఉన్నాయని వాటిపై గ్యాంగ్ వర్క్ చేపట్టి నీటిని పిచికారి చేసి తొలగించాలని, రాంపూర్ నుండి కాజీపేట వరకు ఉన్న మీడియన్ లలో ఉన్న గ్యాప్ ఫిల్లింగ్ ప్రక్రియ చేపట్టాలని, పెద్దమ్మ గడ్డ ప్రాంతం లో మోనో కార్ప్ మొక్కల ఎదుగుదల సరిగా లేదని అందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ దఫా నర్సరీలో సుమారు 10 లక్షల మొక్కలను పెంచాలని అంచనా ఉందని కమిషనర్ సూచించగా అందుకు అనువుగా చర్యలు చేపట్టినట్లు హెచ్ ఓ లు వివరించారు. ఈ కార్యక్రమంలోఉద్యానవన శాఖ అధికారులు రమేష్ లక్ష్మిరెడ్డి ఈ ఈ మహేందర్ డి ఈ లు రవి కిరణ్ రంగారావు హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి అశ్విని ప్రవళిక అనూహ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా వెంకటేష్ గౌడ్



వలిగొండ ఫిబ్రవరి 5 సాక్ష్యం : ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ ఎన్నికలు మంగళవారం సాయంత్రం స్థానిక దివ్యభాల విద్యాలయంలో జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన పాలకూర వెంకటేశం గౌడ్ ఎన్నికయ్యారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సారథ్యంలో ఎన్నికలు నిర్వహించారు.జిల్లా గౌరవ అధ్యక్షులు గా గాదె సోమిరెడ్డి, జిల్లా గౌరవ సలహాదారుగా మెరుగు మధు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీరాములు, మహిళా కార్యదర్శిగా వెల్దుర్తి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా వంగూరు పాండు,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడిగా కృష్ణంరాజు ఎన్నికయ్యారు .కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండవీటి మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున మల్లారెడ్డి, సింగనబోయిన సత్యనారాయణ, మల్లికార్జున్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకూర వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.త్వరలో జిల్లాలోని రెండు రెవెన్యూ డివిజన్ కమిటీలు పూర్తిస్థాయి జిల్లా కమిటీ నియామకం జరగనున్నదనీ ఆయన తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల ఫిబ్రవరి 05(సాక్ష్యం); చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన బెల్లం కిషన్ కుమారుడు బెల్లం ముఖేష్ గత కొంతకాలంగా పేగు కు సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చులు లేక దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్న సమయంలో విషయాన్ని తెలుసుకున్న ఎంపీఎల్ కంపెనీ విపి అజయ్ కుమార్ ముఖేష్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది భవిష్యత్తులో మా సహకారం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సదన్ బాబు,నర్రా మోహన్ రెడ్డి,సాగర్ల నరేష్ యాదవ్,హరికృష్ణ, తిరుమలేష్, చుక్క రాజు,మధు,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శన వాయిదా

చిట్యాల ఫిబ్రవరి 05(సాక్ష్యం); ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే మాదిగల లక్ష డప్పుల వేల గొంతుల మహా సాంస్కృతిక ప్రదర్శన వాయిదా వేయడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో 32 లక్షల పైగా ఉన్నటువంటి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిషన్ సిఫారసు చేసిన కులాల కేటాయింపు సరిగ్గా లేదని దాన్ని సవరించి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మహా ప్రదర్శన తేదీని త్వరలోనే ప్రకటించడం జరుగుతుంది అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధుల నుంచి నూతన హై మాస్ట్ లైట్లు



సాక్ష్యం న్యూస్ మరిపెడ మండల ప్రతినిధి ఫిబ్రవరి 5 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లాలలో మండలాలలో మరియు గ్రామ గ్రామాల్లో హై మాస్ట్ లైట్ల ద్వారా వెలుగులు నింపింది బిఆర్ఎస్ ప్రభుత్వం అంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గుండెపుడి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండెపుడి గ్రామంలో గతంలో కూడా కొన్ని లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది మళ్లీ కొత్తగా మరొక రెండు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు వీటిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిధుల నుంచి ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఈ హైమాస్ట్ లైట్లను గ్రామంలోని మండపం సెంటర్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది మరొకటి తండాలోని సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది వీటి విలువ ఒక లైటుకు ఒక లక్ష 75 వేల రూపాయలు రెండు కలిపి మూడు లక్షల 50 వేల రూపాయలు అయ్యింది అన్నారు కానీ గ్రామంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్యే ఇచ్చాడు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు ఇది సమంజసం కాదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదు ఆరు గారెంటీలలో ఏది అమలు కాలేదు రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఏదో అర కొర పథకాలను అమలు చేస్తున్నారే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్నారు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్పి మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడతారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యామిని రామ్మూర్తి మాజీ ఎంపీటీసీ రంజిత చిరంజీవి ,బోడపట్ల సుధాకర్ ,గాయం జగదీశ్వర్ రెడ్డి ,కోట వెంకటరెడ్డి ,గడ్డం ఉప్పిరెడ్డి ,సోమ గాని శ్రీను, బోడపట్ల ,రవి బోడ పట్ల, రేనయ్య, శ్రీను ,నాగయ్య ,బై రోజు దేవేంద్ర చారి ,సుంకు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి



* వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
* 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలి
* కిసాన్ పరివార్ సభ్యుల డిమాండ్
* విద్యార్థిని రోజా మృతదేహానికి నివాళులర్పించిన కిసాన్ పరివార్ సభ్యులు

మరిపెడ ప్రతినిధి, ఫిబ్రవరి 5(సాక్ష్యం న్యూస్): సీరోల్ మండల కేంద్రంలోని ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో డ్యాన్స్ వేస్తూ కుప్పకూలిన రోజా అనే విద్యార్థిని..చికిత్స నిమిత్తం హాస్పటల్ కి తరలించే లోపు విద్యార్థిని మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. సభావట్ రోజా తండ్రి వీరు. సభావత్ తండా, తానంచర్ల, మరిపెడ మండలం. మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థిని సిరోలు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో సిఇసి మొదటి సంవత్సరం చదువుతుంది. మంగళవారం రాత్రి ఈ ఎం ఆర్ ఎస్ సిరోలు పాఠశాలలో వీడ్కోలు పార్టీ సందర్భంగా రాత్రి 8 గం టల సమయంలో డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయి చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్ వారి స్వగ్రామానికి వెళ్లి పార్థోదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కిసాన్ పరివార్ మరిపెడ మండల కోఆర్డినేటర్ ఎడలి వెంకన్న, వెంకటేశ్వర్లు, సీరియల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్,లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగూలోతు శివవర్మ నాయక్, కిసాన్ పరివార్ దంతాలపల్లి మండల కోఆర్డినేటర్ రవి నాయక్, సోమోజి నాయక్, తదితరులు వారి వెంట వెళ్లి నివాళులర్పించారు.

## వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావుకు సన్మానం



కోదాడ ఫిబ్రవరి 4 (సాక్ష్యం) ఇటీవల వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు గా ఎన్నికయిన సేకు శ్రీనివాస రావు ను బుధ వారం నాడు కోదాడ లోని తేజ ఫార్మసీ కళాశాల అధ్యాపకులు అభినందించి, శాలువాతో సన్మానించి,బొకే, మె మెంటో అందజేశారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల సీ ఈ ఓ గా పనిచేస్తూ వాస వి క్లబ్ అధ్యక్షులు గా ఎన్నిక కావడం చాలా సంతోషం కలిగింది అన్నారు. ప్రిన్సిపాల్ పి.యాదగిరి రెడ్డి,అధ్యాప కులు సాహితి,వీరకుమారి,అంజుమ్, నిఖత్, అమీన్, సిబ్బంది ప్రవీణ,అరుణ,జి.నాగేశ్వర రావు,బి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.


## అల్బెండజోల్ మాత్రల పంపిణీ వందశాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

హనుమకొండ
జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ ( సాక్ష్యం న్యూస్ ) : ఈ నెల 10 వ తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ(నట్టల నివారణ ) కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 10తేదీన నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో (అల్బెండజోల్ ) నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరం లోపు వయసు పిల్లలు 2,36,488 మంది ఉన్నారని వీరందరికి అంగన్ వాడి కేంద్రాల్లో , ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు , జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల వలన పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగకపోవడం , నీరసంగా ఉండటం రక్త హీనతతో చదువు పై శ్రద్ధ చూపించలేక పోతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ , మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి , అన్ని సంక్షేమ శాఖల, విద్యా సంస్థల అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రజలకు నులి పురుగులు ఎలావ్యాపిస్తాయి ,ఆరోగ్యం పై వాటి ప్రభావం, రక్త హీనత, మాత్రలు వేసే విధానం, తల్లి దండ్రులకు ఏఎన్ఎం లు, ఆశాలు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ పరిధిలోని పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు ఇప్పించాలన్నారు. ఒక వేళ ఆ రోజు ఏదైనా కారణాలతో వేయలేక పోయిన వారికి ఫిబ్రవరి 17 వ తేదీన మాత్రలు ఇప్పించాలన్నారు. నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సంబంధిత మెడికల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలని ఉన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ మైక్రో యాక్షన్ ప్లాన్ ను వివరించారు. 1 సంవత్చరం నుండి 2 సంవత్చరం వరకు సగం మాత్రా, 2 నుండి 19 సంవత్చరం ల వారికి పూర్తి మాత్రా ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని తెలిపారు. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్‌సిలలో పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మెప్మా డీఎంసీ రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి



*హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ ( సాక్ష్యం ) : పరకాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే భూములకు సంబంధించి రైతుల నుండి డాక్యుమెంట్స్ సేకరించి పరిహారం అందించి త్వరగా భూసేకరణ ప్రక్రియ ను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యఅన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల డివిజన్ పరిధిలో గ్రీన్ఫీల్డ్ హైవే కోసం సంబంధిత భూముల రైతులకు పరిహారం చెల్లింపు అంశంపై నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులతో సమావేశాన్నినిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరకాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకి సంబందించిపలువురు రైతులకు పరిహారం అందించడం జరిగిందని,మిగిలిన రైతుల వద్ద నుండి డాక్యుమెంట్స్ సేకరించి వారికి త్వరగా పరిహారం అందేవిధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, పరకాల, దామెర, శాయంపేట, మండలాల్లో సంబంధిత రైతులకు ఇప్పటి వరకూ ఎంత మందికి ఇంకా పరిహారం చెల్లించాలనే వివరాలతో పాటు క్షేత్ర స్థాయి పరిస్థితులను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు.భూములిచ్చిన రైతులలో పరిహారం అందని రైతుల నుండి డాక్యుమెంట్స్ సేకరించి పరిహారం అందించి త్వరగా భూసేకరణ ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు.సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, నేషనల్ హైవే అధికారులు,తహశీల్దార్లు జగన్ మోహన్ రెడ్డి, జ్యోతి వరలక్ష్మి దేవి, విజయలక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన ప్రకారంగా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలి



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ ( సాక్ష్యం న్యూస్ ) : రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రకారంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి నర్సంపేట పట్టణ కన్వీనర్ మహాదేవుని జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధన,పరిరక్షణ కోసం పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నర్సంపేట ఆర్డీఓ ఉమారాణికి అందజేశారు.ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన పట్ల జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బీసీలు 56 శాతం ఉన్నారని ప్రకటన చేసి రిజర్వేషన్ అమలు చేయకుండానే చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ ప్రకారం 56 శాతం అమలు చేయాలని కోరారు.గతంలో ఎన్నికలకు ముందు కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన అన్నారు.అలాగే అసెంబ్లీలో 56 శాతం బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేస్తూ తీర్మానాలను కేంద్రానికి పంపాలని సూచించారు.2011 జనాభా లెక్కల ప్రకారం గానే కులగణన తీసుకున్న కేంద్రం ప్రభుత్వం ఇప్పటికీ కులగణన పట్ల దశాబ్దాలు గడిచినా పట్టింపు లేదని ఆరోపించారు.దీంతో దేశ వ్యాప్తంగా చేపడుతున్న విద్య ఉద్యోగాలు,ఉపాది అవకాశాల్లో బీసీ వర్గానికి తీరని నష్టం జరుగుతున్నదని అవేదన వ్యక్తం చేశారు.కులగణన చేపట్టకుండానే 2019 సంవత్సరంలో కేంద్రం ప్రభుత్వం అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తెలిపిందని దీంతో ఇటు తెలంగాణ రాష్ట్రంలో అటు కేంద్రం పరిధిలో బీసీలు అన్నీ విధాలుగా హక్కులు కోల్పోతున్నారని వాపోయారు.ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా కులగణన పట్ల సర్వే చేపట్టి పార్లమెంట్ లో ఆమోదం తెలుపాలని కేంద్రాన్ని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల హక్కులు,రిజర్వేషన్ల కోసం చర్యలు తీసుకోకపోతే పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అందుకోసం నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని బీసీ సంఘాలు ఒక్కతాటిపై నడిచి మన హక్కులను సాధిస్తూ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోక్ కన్వీనర్స్ ఒర్సు సాంబయ్య, ఆకారపు మోహన్, షేర్ల శ్రీనివాస్, కూచన రవీందర్,ఇల్లందుల సాంబయ్య, వెంకన్న , అనూష, అరుణ,పద్మస్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ గ్రహీత రామారావుకు ఘన సన్మానం



కోదాడ ఫిబ్రవరి 4( సాక్ష్యం) విద్యా విభాగంలో వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ డాక్టరేట్ గ్రహీత మామిడి రామారావుకు కోదాడ ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలిగంటి మురళి బుధవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జనవరి 31న ఢిల్లీలో ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ ఏర్పాటు చేసిన డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ను అందించారనీ తెలిపారు. కోదాడ ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీనివాస్, నకిరికంటి కరుణాకర్ పాల్గొన్నారు.

## ఏ ఎస్ఐగా ప్రమోషన్ పొందిన అబ్దుల్ ఖయ్యాం



కోదాడ ఫిబ్రవరి 4 (సాక్ష్యం) కోదాడ పట్టణం లోనీ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖయ్యాం ఏ ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తోటి సిబ్బంది కలిసి బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కోదాడ ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యాం ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, షేక్ అజహర్ బాబా, షేక్ పాసి, మొహమ్మద్ ఇమ్రాన్, అతర్ బాబా, మహమ్మద్ సక్సేనా, చిత్తలూరి అన్వేష్, మీగడ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే


* ప్రతిపక్షాలపై ఫైర్ అయిన కోదాడ కాంగ్రెస్ నేతలు

కోదాడ ఫిబ్రవరి 4 (సాక్ష్యం) భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని బీసీ కులగణన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ్ నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని కోదాడ కాంగ్రెస్ సీనియర్ నేతలు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది,తెచ్చింది సోనియా గాంధీ అని అన్నారు.గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో బీసీ కులగణన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఒక్కరోజు సర్వే చేసి చేతులు దులుపుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల కాలంలో కుల గణన అధికారులతో అంగన్వాడి టీచర్లతో పూర్తిస్థాయిలో నివేదికను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ భాయ్, సైదుబాబు, శ్రీను, సూర్యనారాయణ, బాగ్దాద్, వెంకటేశ్వర్లు, షరీఫ్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
బీసీలను నయా మోసానికి తెరలేపిన సీఎం



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్) :కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచి, బీసీ లకు 42 శాతం ఇచ్చి ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తానని సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడితో కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకుని తీరా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలనునయామోసానికితెరలేపిందన్నారు.అసెంబ్లీ సాక్షిగా మేము చట్టబద్ధం చేయలేమని చేతులెత్తేసి మా పార్టీ పక్షాన బీసీలకు 42 శాతం ఇస్తామని,ఇతర పార్టీలు కూడా ఇవ్వాలని మరో మోసానికి కాంగ్రెస్ పార్టీ పూనుకుంటున్న విషయాన్ని బీసీ వర్గాలు గమనించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కోసమే బిసి రిజర్వేషన్ కాకుండా ఈ రిజర్వేషన్ ను చట్టబద్ధత కల్పిస్తే అన్నిట్లో వారికి అవకాశం ఉంటుందన్నారు.బీసీలకు స్థానిక సంస్థల్లో సర్పంచ్ గా,ఎంపిటిసిగా పదవుల కోసం కాదు ఈ పంచాయతీ, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.100 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం ప్రజలకు అవకాశం ఇవ్వలేదా అని ప్రశ్నించారు.ఇంత వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రాధాన్యత తమ పార్టీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నట్లేనా ? దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, అమలు చేయకుండా ఎలా నమ్మబలికారో వంకర బుద్ధిని ప్రదర్శించి పథకాల్లో కోత విధించారో అవి రుణమాఫీ, రైతు భరోసా, బోనస్,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు 12000 పథకాలు ఎలా మోసమో బిసి రిజర్వేషన్ కూడా అదే మోసంగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో భారీ మోసంగా మిగిలిపోతుందని జోస్యం పలికారు.అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ పార్టీ తప్పుడు లెక్కలతో వాళ్ల బండారం బహిర్గతమైందన్నారు. కేసిఆర్ సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న నిబద్ధత కాంగ్రెస్ పార్టీ చేసిన కుల గణ సర్వేలో లేదనేది స్పష్టంగాఅర్థమవుతుందని తెలిపారు. ఇది స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న నగ్నసత్యం అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సర్వే వివరాలు ప్రభుత్వ వెబ్సైట్లో ఉన్నాయని అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పార్టీ బయటపెడితే దాన్ని అధికార వెబ్సైట్ నుండి గంటలోనే మాయం చేసిన నీచ,నికృష్ట, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేది దీనిబట్టి చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రోజుకు ఒక మాట,పూటకు ఒక వేషంతో వ్యవహరిస్తోందని దీన్ని ప్రజలందరూ గమనించాలని అన్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ విడుదల చేసిన 5000 రూపాయలు మాత్రమే రైతుబంధు కింద రైతులకు ఖాతాలో వేసి చేతులు దులుపుకున్నారు. దీనిలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ 2500 బాకీ పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు సీజన్లకు గాను 15000బాకీ పడ్డారు. వీటిని బేషరతుగా రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే, ఎన్నికల షెడ్యూలు రాకముందే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు రైతులకు బాకీబడ్డ రూ. 17500 చెల్లించాల్సిందేనన్నారు.రైతులకు డబ్బులు విడుదల చేశాకే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని బిఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రజా పాలనలో అందరికీ ఇందిరమ్మ ఇండ్లని, సంక్షేమ పథకాలు అని ఊరించి మండలానికి ఒక చిన్న కుగ్రామాన్ని ఎంచుకొని దొంగల వలె తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు పెట్టి ప్రజలను ఊరించి లబ్ధిదారుల పేర్లు చదివి అందరికీ ఇచ్చినట్టు ఫోటోలకు పోజులు ఇచ్చారే.. తప్ప ఒక్క లబ్ధిదారుడికి మంజూరు పత్రం ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు.అందరికీ రేషన్ కార్డులని,ఆ జాబితా అంతా తప్పులతడుకో అర్థమైందని చివరికి నా ప్రమేయం లేకుండా నా పేరు కూడా అందులో ఎక్కించి నీచ రాజకీయాలకు పాల్పడ్డ దౌర్భాగ స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు.కుల గణన సర్వేలో 55వ నెంబర్ కాలంలో మీకు రేషన్ కార్డు ఉందా? లేదా..? అని ప్రశ్న ఉంటే దానికి నేను లేదని టిక్ చేస్తే జాబితాలో నా పేరు వచ్చిందన్నారు.దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ సర్వే ఎంత తప్పులతడుకో, ఎంత లోప భూయిష్టంగా ఉందో, ఎంత అబద్దమో, ఎంత మోసమో స్పష్టంగా అర్థమవుతుంది ప్రజలు గమనించాలన్నారు.కుల గణన సర్వేలో మీకు రేషన్ కార్డు కావాలా..? వద్దా..? అనే ఆప్షన్ లేనేలేదు. రేషన్ కార్డు లేకుంటే 00 పెట్టమని ఉంది. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ విధానంలో ఎంచుకున్న ప్రొఫార్మ తప్పని స్పష్టంగాఅర్థమవుతుంది.ప్రభుత్వ డ్రామాలో భాగంగానే పథకం ప్రకారమే ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల చేసి కోడ్ ముగిగానే ఇండ్లు ఇస్తాం, రైతుబంధు వేస్తాం, రేషన్ కార్డులు వేస్తాం అంటూ పబ్బం గడుపుకునే విధానమే తప్ప రైతులకు ప్రజలకు మేలు చేసే ఏ ఒక్క కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంచుకునే విధానంలో లేదని ఆరోపించారు.ప్రభుత్వం ఇస్తానన్న వరి ధాన్యానికి బోనస్ ఇంతవరకు దిక్కేలేదు.. పాకాల ఆయకట్టు రైతులకు ఒక్క రూపాయి పడ్డ పాపాన పోలేదన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బోనస్ కింద ప్రభుత్వం 87 కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, వడ్లు ఎత్తి రెండు నెలలు అవుతుందని రైతులకు బోనస్ పడకుండా అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని వాళ్లకు సిగ్గు,శరం ఉంటే బోనస్ విడుదలకు పూనుకోవాలని అన్నారు. వీటన్నింటిని ఇవ్వకుండా సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగే దమ్ముందా ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లో ఓట్లు అడుగుతారని విమర్శించారు. అబద్దాలకోరుగా గిన్నిస్ బుక్ రికార్డు సాధించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తయారయిందని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మివెంకటనర్సయ్య ,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మాజీ జెడ్పీటీసీలు బత్తిని స్వప్న-శ్రీనివాస్ గౌడ్ ,బాలునాయక్ ,మాజీ ఎంపీటీసీలు షేక్ సుభాన్ భీ మౌళన ,సొసైటి డైరక్టర్లు , బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు ,మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు



**కోదాడ ఫిబ్రవరి 4 (సాక్ష్యం):** ఉత్తం మాదిగల పాలిటీ ఉత్తముడు మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారు .మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు 30 సంవత్సరాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడానికి ఎస్సీ వర్గీకరణ కమిటీకి నాయకత్వం వహించిన గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి చిత్రపటానికి నడిగూడెం మండలం చాకిరాలలో వారి చిత్రపటానికి మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లోని ఉత్తంకుమార్ రెడ్డి ఓ నీతి నిజాయితీ ,నిబద్ధతగల వ్యక్తి అని, ఎంతో అపారమైన రాజకీయ అనుభవం గల వ్యక్తి ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి చైర్మన్ కావడం మాదిగ మరియు ఉప కులాల అదృష్టమని అన్నారు. మరియు అందుకు సహకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి యావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని, వర్గీకరణ విషయంలో దూరదృష్టి కలిగిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కమిటీ చైర్మన్గా ఉండడం మూలంగానే ఇది సాధ్యమైందని ఇట్టి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి ఎన్నంటి ఉంటుందని అన్నారు స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి గారి సహకారం మంత్రి గారికి ఉందని అన్నారు.

కార్యక్రమంలో నూకపొంగు వెంకటేశ్వర్లు ,రెడ్డి సైదులు, సందీప్ ము త్యాలు స్వామి బాబు గడ్డ మీద వీరమ్మ వీరమ్మ సాయి సురేష్ చందు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మరిపెడ ప్రతినిధి ఫిబ్రవరి 5 (సాక్ష్యం న్యూస్ )** మహబూబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీ లోని ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పేద మధ్య తరగతి వారికి మేలు జరుగుతుంది ప్రపంచంలో భారత్ 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది రైతులకు 5 లక్ష్యల వరకు కిసాన్ క్రెడిట్ కార్డులు నెలకు లక్ష్య రూపాయలు జీతం పొందిన వారికి ఎలాంటి ట్యాక్స్ ఉండదు టీవీ మొబైల్ ఉత్పత్తులు రేట్లు తగ్గించిన ఘనత మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేనిని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి భాస్కర్,బింగి రమేష్, తప్పట్ల రాములు,భూక్యా సాయి కుమార్,భూక్యా శ్రీనివాస్,ఆకుల హరిక్రిష్ణ,అనంతుల సురేష్,తొండ సతీష్ భూక్య సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ మరిపెడ కమిటీ అధ్యక్షుడు భాషిపంగు వీరబాబు ఎన్నిక



**మరిపెడ ప్రతినిధి ఫిబ్రవరి 5 (సాక్ష్యం న్యూస్)** ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ కమిటీని ఈరోజు మండల కన్వీనర్ ఎడెల్లి పరశురాములు ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షులు అయినాల వెంకన్న సహకారంతో ఈరోజు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా భాషిపంగు వీరబాబు,ఉపాధ్యక్షులు గా సోమారపు రమేష్, కార్యదర్శి గా భాషిపంగు సునీల్, కోశాధికారిగా ఎడెల్లి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా జినక సతీష్, సహాయ కోశాధికారిగా భాషిపంగు విజయ్, ప్రచార కార్యదర్శిగా భాషిపంగు గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరంతా మాదిగ ఉప కులాలని అందరినీ కలుపుకొని పనిచేస్తామని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని,మాదిగ జాతి అభ్యున్నతి కోసం మాదిగలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ముందుండి పోరాడుతామని, అలాగే మాదిగ జాతి లో ప్రతి ఒక్కరు కూడా ముందుండి నడిచి ఈ యొక్క ఉద్యమాన్ని ఉధృతం చేసి ఏబిసిడి వర్గీకరణ జరిగేంతవరకు కూడా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ముందుండి నడవాలని పిలుపునిచ్చారు... ఫిబ్రవరి 7 తారీఖున జరిగే లక్షల డప్పులు -వేల గొంతుకలు కార్యక్రమాన్ని ప్రతి మాదిగ జాతి బిడ్డ డప్పు సంకనేసుకొని నగరం నడిబొడ్డులోకి వచ్చి మాదిగ జాతి బిడ్డలు తండోపతండాలుగా వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు శాగంటి రమేష్, పోలెపాక ప్రవీణ్,ఇరుగు రవీందర్ లు మరిపెడ పట్టణ మాదిగ యువకులు గ్రామ పెద్దలు ఎడెల్లి సైదులు, మట్టే కాటయ్య, భాషిపంగు రవికాంత్,బాసిపొంగు లక్ష్మయ్య, బాసిపంగు శ్రీరాములు, భాష పొంగు శ్రీను, ఎడెల్లి ఇద్దయ్య, ఎడెల్లి రవి,ఎడెల్లి సత్యనారాయణ,భాషిపంగు సురేష్,బాసిపొంగు కృష్ణ , అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బాష్పంగు రంజిత్, ఇరుగు హరీష్ ,మట్టె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ భరోసా పథకం

# అమలులో అవకతవకలు





- * మహిళలను రాత్రి సమయంలో ఉపాధి హామీ పని పుస్తకాలు రాయడానికి ఇంటికి రమ్మని వేధింపులు
- * గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ని వెంటనే తొలగించాలి
- * అతని అరాచకాలకు హద్దు లేకుండా పోయింది
- * పుస్తకాలు రాయాలంటే 30 రూపాయలు డిమాండ్
- * తను చెప్పిన బ్యాంకు లోనే ఖాతాలు ఓపెన్ చేయాలి
- * లేకుంటే కరువు పనికి అర్హులు కారని హెచ్చరిక

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 05 (సాక్ష్యంన్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని బాధలపురం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజా పాలన గ్రామసభలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో చాలా అవకతవకలు ఉన్నాయని గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తన సొంత వారికి భూములు ఉన్నా కూడా లేవు అనే విధంగా సృష్టించి వారికి మాత్రమే ఈ పథకం వర్తించేలా తప్పుడు నివేదిక ఇచ్చారని తప్పుడు తడకలుగా నివేదిక ఉన్నదని గ్రామంలో అనేక రకాలైనటువంటి మోసాలకు పాల్పడినాడని ఆడవారిని ఉపాధి హామీ పుస్తకాలు రాయడానికి తన సొంత ఇంటికి రమ్మని వేధించే వారిని అదేవిధంగా పని పుస్తకాలు రాస్తే 30 రూపాయల చొప్పున పుస్తకానికి వసూలు చేసే వారని తను చెప్పిన బ్యాంకు లోనే ఖాతాలు ఓపెన్ చేయాలని లేకుంటే కరువు పనికి అర్హులు కారని హెచ్చరికలు జారీ చేస్తూ నీకు నచ్చితే రండి లేకుంటే లేదని చెప్పి హుకుం జారీ చేస్తూ.. మీ ఇష్టం వచ్చింది చేసుకోరి అనే విధంగా మాట్లాడుతూ భయభ్రాంతులకు గురి చేసేవాడని బాధల పురం గ్రామ ఉపాధి హామీ పథకం కూలీలు బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి మిర్యాలగూడ ఎమ్మార్వో కి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవోకి వినతి పత్రం ఇచ్చి వారి నిరసన తెలియజేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే విచారణ జరిపించి ఎవరికి భూములు ఉన్నవి ఎవరికి భూములు లేవు ఎవరు జాబ్ కార్డు అర్హులు ఎవరు జాబ్ కార్డు అర్హత లేని వారు వీరందరినీ గుర్తించి నిజమైన వారిని గుర్తించి పేద నిరుపేదలను ఆదుకోవాల్సిందిగా గ్రామస్తులు సబ్ కలెక్టర్ ని మిర్యాలగూడ ఎమ్మార్వో ని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీ డి వోకి వారి సమస్యలు విన్నవించుకున్నారు. ఈ విషయమై తక్షణమే తమ తమరు స్పందించి బాధల పురంలో జరిగినటువంటి అవకతవకలను సరిచేసి నిజమైన అర్హులకు మాత్రమే పథకాలు వర్తించే విధంగా చేయాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** చరిత్రలో లేని విధంగా బీసీ లకు చట్ట బద్దత కల్పిస్తూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం ప్రారంభించిందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డిఅన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్దత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదంతెలియజేయండం పట్ల హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయినిమాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మల్లు రవి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.కొన్ని ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని,సంక్షేమాన్ని ఆమోదించగా పోయిన ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని కూడా స్వాగతించక పోవడం దురదృష్టకరమన్నారు.గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు.లిమ్కా బుక్ రికార్డ్ కోసం నివేదికలు పంపిన గత పాలకులు ప్రజల్లో ఎందుకు పెట్టలేదని,చట్ట బద్ధత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.బీసీ ల సంఖ్య తగ్గిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.గతంలో కంటే ఓసీల సంఖ్య పెద్దగా మార్పు లేదన్నారు.బి ఆర్ ఎస్ హయాంలో 20 శాతం చూపించిన ఓసీ ల లెక్కలు 15 ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. కొంతమంది బీసీ నేతలు వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని సమావేశాలకు హాజరు కాలేకపోయారు కానీ బీసీ ల లెక్కల పట్ల వారికి ఎటువంటి వ్యతిరేకత లేదని చెప్పారు.ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాజకీయ ఉనికి దెబ్బ తింటుందని కొందరు మూర్ఖులు తమ అభద్రత భావాన్ని చెప్పలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని,గతంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చిందని మహాత్మాగాంధీ ఉపాధిహామి పథకాన్ని అమలు చేసిందని,పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు సమాచార హక్కు చట్టం తెచ్చిందని,రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినాకులాలకుఅతీతంగా,రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.దేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ ఈవి శ్రీనివాస్ రావు , ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఆర్ టీఏ మెంబర్ పల్లకొండ సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పీఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా రవి నాయక్

* కండువా కప్పి నియామక పత్రం అందజేసిన ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్



**మరిపెడ ప్రతినిధి, ఫిబ్రవరి 5(సాక్ష్యం న్యూస్):** లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్)గుగులోతు భీమా నాయక్ చేస్తున్న విరోచితమైన పోరాటాలకు ఆకర్షితుడై మరిపెడ మండల కేంద్రంలో జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ సమక్షంలో రవినాయక్ సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. లంబాడీ హక్కుల పోరాట సంఘం చేసే ప్రతి పోరాటంలో ముందుకు నడుస్తానని,నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి లంబాడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని,భవిష్యత్తులో జరిగే ప్రతి పోరాటంలో ముందుంటానని రవి నాయక్ తెలియజేశారు. త్వరలో భారీ బహిరంగ సభ సైతం నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడలి వెంకన్న,ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సోమెజీ నాయక్ పాల్గొన్నారు.

## ఏళ్ల సత్తమ్మకు నివాళులు అర్పించిన మండలి చైర్మన్ గుత్త



**చిట్యాల ఫిబ్రవరి 05(సాక్ష్యం);** చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ మాతృమూర్తి ఎల్ల సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె సంతాప సభలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి హాజరై ఏళ్ల సత్తమ్మ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏళ్ల చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, తెరటిపల్లి హనుమంతు, దేవదాస్, జడల చిన్న మల్లయ్య, గుండెబోయిన సైదులు, కొసనం అశోక్, ఎరుపుల పరమేశం, ఎస్కే ఇబ్రహీం, జిట్ట చంద్రకాంత్, ఉప్పల్ రెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

## ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 05);** పినపాక మండలం సీతంపేట గ్రామంలో గల రాజరాజేశ్వర దేవస్థాన ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుదవారం దేవస్థానంలో సమావేశమైన సభ్యులు పలు అభివృద్ధి అంశాలపై , శివరాత్రి మహోత్సవం గురించి చర్చించారు. నూతన అధ్యక్షులుగా బండారు నరేంద్ర, కొండేరు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా అరే శంకరయ్య , ప్రధాన కార్యదర్శి గా బండారు రామ చందర్ రావు, కోశాధికారిగా అరే లెనిన్ ప్రసాద్, కొండేరు కృష్ణ మూర్తి తో పాటు16 మంది సభ్యులుతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు బండారు నరేంద్ర, కొండేరు వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ శివరాత్రి మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శరాజ రాజేశ్వర ఆలయ నూతన కమిటీ సభ్యులు, గ్రామస్తులు , తదితరులు,పాల్గొన్నారు.

## బీజేపీ అధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** బీజేపీ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నర్సంపేట అమర వీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హజరైన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నాడు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా 8వ సారి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 పేదలు, అణగారిన వర్గాలు, రైతులు, మహిళలు, యువకులు అందరికీ ఎంతో మేలు చేసే విధంగా ఉందని అన్నారు.ముఖ్యంగా వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షలకు పెంచడం ద్వారా వేతన జీవులకు భారీ ఊరట కలిగిందని అన్నారు.ప్లాట్ ఫామ్ వర్కర్స్ కి ఉచిత బీమా సదుపాయం కల్పించడం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికచేయూతనిస్తుందని అన్నారు. భారత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్లో 1.45 కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం అనేక సంస్కరణలు తీసుకురానుందని అన్నారు. దీనికిగాను కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్ 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచిందని, వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాలలో దిగుబడి పెంచే విధంగా ప్రధానమంత్రి ధన-ధాన్ కృషి యోజన పథకం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. అధిక దిగుబడి నిచ్చే చీడపీడలను తట్టుకునే కొత్త వంగడాలను అభివృద్ధి చేసేందుకు జాతీయ కమిషన్ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గతంలో ప్రధానమంత్రి ప్రకటించిన విధంగా కిసాన్ సమ్మాన్ నిధికి 60 వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతుల ఖాతాలను ప్రతి సంవత్సరం 10,000/- రూపాయలు రైతు పెట్టుబడికి జమ చేయనున్నారు.దేశంలోని 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ యోజన ద్వారా బ్రాడ్బండ్ సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానుందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు రెండు కోట్ల వరకు ఋణ సదుపాయం ఏర్పాటు చేయనందుని అన్నారు. స్టార్ట్ అప్ కంపెనీలకు 10 కోట్లుగా ఉన్న ఋణాలు 20 కోట్లకు పెంచడం జరిగిందన్నారు.సీనియర్ సిటిజన్స్ ఎఫ్డీ లపై వచ్చే ఆదాయానికి టాక్స్ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు.గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ఈ దేశం యొక్క ప్రగతిని సూచిస్తున్నాయి. ప్రజా సంక్షేమం పట్టని ప్రతిపక్షాలు, అభివృద్ధిని ఆకాంక్షించని పార్టీలు ఈ దేశంలో తమ మనుగడలేదని భావించి ఇటీవల ప్రకటించిన బడ్జెట్ పై నోరు పారేసుకుంటున్నాయి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఏడాది కాలంలోనే తన నిజస్వరూపాన్ని బహిర్గతం చేసింది, కాంగ్రెస్ అసమర్థ పాలనలో అన్ని రంగాలలో తెలంగాణ అవస్థలు పడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ను వ్యతిరేకిస్తుంది. తమ గ్యారెంటీలపై నమ్మకం ఉంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఇంతటి అద్భుతమైన బడ్జెట్ను ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది - కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. 12 లక్షల ఆదాయం ఉన్నవారికి పన్ను రద్దుతో చాలావరకు మధ్యతరగతి మరియు ఉద్యోగస్తులకు ఉపశమనం లభించింది అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ పేరును ప్రస్తావించకపోతే తెలంగాణకి ఏమీ ఇవ్వనట్లా అని కాంగ్రెస్ మేధావులను ప్రశ్నించారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాలలో తెలంగాణ రాష్ట్రానిచి భాగస్వామిగా ఉంటుందని గుర్తు చేశారు. అర్బన్ స్టేట్ గా ఉన్న తెలంగాణకు పదివేల కోట్లు రాబోతున్నాయని రాష్ట్రంలో 125 అర్బన్ లోకల్ బాడీస్ ఈ అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు వడ్డేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజ నేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దు గ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధార పు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు ఠాకూ ర్ రవీందర్ సింగ్, కూనమల్లపృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్, నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మో ర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ , నియోజకవర్గ బిజెపి నాయకు లు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఉత్తరాంధ్రవాసులు కల

**విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్**

**విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు**

**కేంద్ర నిర్ణయంపై ఎంపి శ్రీభరత్ హర్షం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(సాక్ష్యం): ఉత్తరాంధ్ర వాసులకు కేంద్రం పండగలాంటి వార్త చెప్పింది. విశాఖపట్నం రైల్వే డివిజన్, విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఎన్నో ఏళ్ల తరవాత ఇలా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది. విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించింది. కూటమి ప్రభుత్వం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని కేంద్రం తాజా ఉత్తర్వులు విడుదల చేసింది. వాల్తేర్ డివిజన్ పేరును విశాఖపట్నం డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు రిలీజ్ అయ్యాయి. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు రానున్నాయి. రాయగడ రైల్వే డివిజన్ పరిధిని కూడా ఖరారు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ డివిజన్‌లో 410 కిలోమీటర్ల పరిధిని చేర్చారు రైల్వే అధికారులు. కొండపల్లి - మోటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌గా మారుస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఎన్నో రోజులుగా ఉత్తరాంధ్ర వాసులకు చిరకాల వాంఛగా ఉన్న సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని నిర్ణయించడంతో పాటు విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో పాటు విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 410 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్చింది కేంద్రం. విశాఖ డివిజన్ పరిధిలో ఏయే మార్గాలను చేరుస్తున్నారనే విషయాన్ని కూడా వెల్లడించింది కేంద్రం. అదే విధంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను మార్చారు. విశాఖ రైల్వే డివిజన్‌లో పలాస నుంచి విశాఖపట్నం దువ్వాడ, కూలేరు నుంచి విజయనగరం, నవపాడు జంక్షన్ వరకు.. సింహాచలం నార్త్ నుంచి దువ్వాడ బైపాస్ వరకు.. వడ్లపూడి నుంచి దువ్వాడ-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వరకు రైల్వే ట్రాక్ మొత్తం విశాఖ రైల్వే డివిజన్‌లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. రాయగడ రైల్వే డివిజన్‌లోని కొన్ని మార్గాలను విశాఖపట్నం రైల్వే డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. రెండు డివిజన్ల పరిధిని ఖరారు చేశారు. విశాఖ రైల్వే డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేయడంతో సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి దాన్ని మార్చేశారు. ఇంతకు ముందు గుంటూరు, గుంతకల్లు, విజయవాడ రైల్వే డివిజన్‌లు సౌత్ ఇంట్రన్ రైల్వే పరిధిలో ఉండేవి.. ఇప్పుడు వీటన్నింటినీ సౌత్ కోస్టల్ రైల్వే పరిధిలోకి తీసుకొస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వాల్తేరు రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూ, విశాఖపట్నం డివిజన్‌గా పేరు మార్చుతూ రైల్వే బోర్డు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష సాకారం చేయడంతో పాటు, రైల్వే ఉద్యోగుల్లో సందేశాలను తొలగించింది. 132 సంవత్సరాల చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తోంది కేంద్రం. వాల్తేరును 'విశాఖపట్నం డివిజన్' గా పునర్ నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ కేంద్రం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం విశాఖ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుందన్నారు. ఈ 4 డివిజన్లతో విశాఖపట్నం రైల్వే మరింత బలోపేతం కానుంది. మెరుగైన మౌలిక వసతులు, రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ శ్రీభరత్ వివరించారు. విశాఖపట్నం డివిజన్ ఏర్పాటుతో రైల్వే మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందనున్నాయని శ్రీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరింత మద్దతు వచ్చే అవకాశం ఉంది. దాంతో రానున్న రోజుల్లో విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు హబ్‌గా మారనుంది. రైల్వే ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, కొత్త రైళ్ల ప్రవేశం, ఆధునికీకరణ ప్రణాళికలు, మెరుగైన ప్రయాణ అనుభవానికి ఇదొక కీలక పరిణామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి, సీఎం చంద్రబాబు కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

కుదేలవుతున్న పౌల్ట్రీ పరిశ్రమ

చికెన్ లవర్స్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

విజయవాడ,ఫిబ్రవరి5(సాక్ష్యం): ఏపీలో అంతుచిక్కని వ్యాధితో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ పరిశ్రమ దిక్కుతోచని స్థితిలో పడింది. అంతుచిక్కని వైరస్ బారిన పడి నెలరోజుల్లోనే సుమారు 4 లక్షలకు పైగా కోళ్లు మరణించినట్లు తెలుస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో 450 వరకు పౌల్ట్రీలు ఉండగా, 15 రోజుల్లోనే లక్షల్లో కోళ్లు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ వల్ల సగటున కోడికి రూ.300 వరకు నష్టం వస్తోందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. కోళ్ల మరణాలకు కారణాలపై అధికారులు సైతం అంచనాకు రాలేకపోతున్నారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని, నివేదిక రావాల్సి ఉందని అంటున్నారు అధికారులు. అంతవరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అప్పటికప్పుడే కుప్పకూలి చనిపోతుండటంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్ల మరణాలు సాధారణమే అయినప్పటికీ ఈ రేంజ్ లో మరణాలు సంభవించటం పౌల్ట్రీ రైతులను కలవరపెడుతోంది.. అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు. రోజురోజుకీ కోళ్ల మరణాల సంఖ్య పెరుగుతుండటంతో వినియోగదారులు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. చికెన్ కు గిరాకీ తగ్గటంతో అటు వ్యాపారులు, అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో పౌల్ట్రీ రైతులు సతమతం అవుతున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టి పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

వైద్యుల సూచన మేరకు విశ్రాంతి

అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన



విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది. ఈ వ్యాధి ఎక్కువ ముదిరితే చేతికి సంబంధించిన కండరాలు కృశించి పోయే అవకాశం ఉంది. దీనివల్ల రక్తసరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. చేతుల్లో స్పర్శ తగ్గడం, ఆందోళన పడటం, బలహీనంగా ఉండటం, తరచూ తలనొప్పితో బాధపడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్రమంగా జీవన్మరణ సమస్యగా కూడా మారవచ్చు.

# ప్రజలపై భారం వేయలేమన్న బాబు నిర్ణయం సమర్థనీయం

రాష్ట్రాన్ని ఉపయోగించుకుంటున్న కార్పోరేట్లపై పన్నులు వేయాలి

అప్పుడే రాష్ట్ర ఆర్థికస్థితి బలోపేతం అవుతుంది: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విజయవాడ,ఫిబ్రవరి5(సాక్ష్యం): 'ప్రపంచం మారుతుంది-చంద్రబాబు కూడా మారాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారనీ, వారిపై ఎలాంటి భారాలను వేయలేమని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని వాడుకున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలపై ట్యాక్సులను వేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు రాష్ట్రానికి బోలెడంత ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవాలన్నారు. బుధవారం ఉదయం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ..పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ముందుగా వచ్చిన ఆర్థిక సర్వే .. ప్రజల ఆర్థిక శక్తి పడిపోతుందని, ప్రజలిక భారాలను భరించగలిగే స్థితిలో లేరని తెలిపిందన్నారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, వారిక భారాలను భరించలేరన్న విషయాన్ని పార్లమెంటులో బ్జడెట్‌ను ప్రవేశపెట్టక ముందే చంద్రబాబు గుర్తించి ఉంటే బాగుండేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో పెట్టుబడులన్నీ వెనక్కు వెళ్లిపోతున్నాయన్నారు. షేరు మార్కెట్లు తగ్గిపోతున్నాయని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మాంద్యపు ప్రభావం నేడు భారతదేశంపై పడుతుందన్నారు. భారతదేశం అంతర్జాతీయ మార్కెట్‌లోకి వెళ్లి బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధిస్తుందని, 8 శాతం అభివృద్ధి సాధిస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలన్నీ భోగస్సేనన్నారు. కేవలం కార్పొరేట్ శక్తులకు బలాన్నివ్వడం కోసం చెబుతున్న మాటలే తప్ప ఎలాంటి వాస్తవం లేదన్న విషయాన్ని ఆర్థిక సర్వే తేటతెల్లం చేసిందని వివరించారు. ఇప్పుడు ప్రజలపై ఇక అదనపు భారాలు వేయలేమని చంద్రబాబు చెప్పారని, అయితే ప్రజలు అప్పుల భారాల్లో ఉన్నారని, అదనపు భారాలను భరించలేరని వామపక్షాలు ముందుగానే గత నవంబర్ నెలలోనే చెప్పినట్లు శ్రీనివాసరావు గుర్తు చేశారు. కానీ ఆ రోజుల్లో చంద్రబాబు మాట్లాడుతూ ? మామూలు స్టేట్ రోడ్లకు కూడా ట్యాక్స్ వేయాలని అన్నారని గుర్తు చేశారు. ఖజానా ఖాళీగా ఉందని, ఒక శాతం జీఎస్టి పెంచుతామని వీటన్నిటిపై సెంట్రల్‌కు ప్రతిపాదన కూడా వారు పంపారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఖజానానే ఖాళీగా ఉన్నప్పుడు? ప్రజల ఖజానా ఏమైనా నిండుగా ఉందా ? అని ప్రశ్నించారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు పెంచుతున్నారని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలపై భారం మోపారని విమర్శించారు. గతంలో ఎన్నడూ ఇలా



వరుసగా 3 సార్లు జనాలపై ఇలా ట్రూఅప్ ఛార్జీలను వేయలేదని చెప్పారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, ట్రూ అప్ ఛార్జీలను ప్రజలు భరించలేరని గతంలోనే వామపక్షాలు స్పష్టం చేశాయన్న సంగతిని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించి ప్రజలపై భారాలు వేయలేము అని చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్తులమ్మి ఖజానాను నింపుకుంటామంటే దాన్ని ఏమాత్రం సమ్మతించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రావల్సిన వనరులున్నాయని, రూ.20 వేల కోట్లు ఇప్పటికే కేంద్రం ఏపీ రాష్ట్రానికి బకాయి ఉందని తెలిపారు. పోలవరానికి కేంద్రం కేవలం డ్యాం కట్టడానికి నిధులిస్తుంది కానీ పునరావాసానికి ఇవ్వడం లేదని చెప్పారు. 2013 చట్టం ప్రకారం ? పునరావాసానికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు నిధులను రెన్యువల్ చేస్తున్నారు కానీ పునరావాసానికి మాత్రం పదేళ్ళనాటి పద్ధతినే అనుసరించడం న్యాయం కాదన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ పునరావాసాన్ని అప్‌డేట్ చేసి రూ.10 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని, వారికి ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు, ఆదివాసీలకు ఇవ్వాల్సిన పూర్తిస్థాయి భద్రతను ఇస్తేనే పోలవరం పూర్తవుతుందని, పునరావాసం పూర్తవుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కేంద్రం నుండి రావల్సిన రెవెన్యూ లోటు భర్తీ, కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు, చట్ట ప్రకారం రాష్ట్రానికి రావల్సిన ప్యాకేజీలను, ప్రత్యేక హోదాను సాధించాలని కోరారు. రాష్ట్రంలో కడప ఉక్కు ఫ్యాక్టరీని బలపరిస్తే ప్రజలకు ఉపాధి దొరుకుతుందని, కొనుగోలు శక్తి పెరుగుతుందని, అప్పుల నుండి కోలుకుంటారని అన్నారు. డీఎస్సీ సీట్లు భర్తీ చేయాలన్నారు. ప్రజలపై అదనపు భారాలను వేయబోమని చెప్పడమే కాదు కానీ ప్రజల ఆదాయ మార్గాలను పెంచే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని శ్రీనివాసరావు కోరారు. కేంద్రంతో పోరాడి రాష్ట్రానికి రావల్సిన నిధులన్నిటినీ తీసుకురావాలని ఆశించారు. .ప్రజలపై కాదు సెలక్టివ్ కార్పొరేట్లపై పన్ను భారం పెంచాలని అన్నారు. జీఎస్టీ పెంచి సామాన్యులపై భారం పెంచవద్దని అన్నారు. రాష్ట్ర వనరులను వాడుకుంటున్న కార్పొరేటర్లు ఎందుకు మనకు డబ్బివ్వరని నిలదీశారు. అమెరికాతో సహా ప్రపంచ దేశాలన్నీ ప్రభుత్వ రంగాలను బలపరుచుకుంటున్నాయని తెలిపారు. కమ్యూనిస్టులు కాదు.. చంద్రబాబు నాయుడు మారాలని చెప్పారు. ఇది 2000 వ సంవత్సరం కాదని, నేడు ఎకానమీ గ్రీనరీగా లేదని అన్నారు. సంక్షోభంలో ఉన్న ప్రపంచం పరుగెత్తుకొచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టబోరన్న సంగతి చంద్రబాబు గుర్తించాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవడమే ప్రధాన కర్తవ్యమన్నారు. కమ్యూనిస్టు దేశాలు డెవలప్ అవుతున్నాయని, పలు దేశాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని, ప్రపంచం మారుతుందని చంద్రబాబు గుర్తించాలన్నారు.

దానికనుకూలంగా విధానాలను మార్చుకోవాలని సూచించారు. విజన్ 2047 ఆకాశంలో మబ్బులాంటిదని, మబ్బులను చూసి ముంతలో నీళ్లను పారబోసుకోకూడదని చెప్పారు. ఏపీలోని పెట్టుబడిదారులు వేరే దేశాల్లో పెట్టుబడులు పెట్టడం కంటే మన రాష్ట్రంలోనే పెట్టుబడులు పెట్టేలా చేయాలని కోరారు. మన రాష్ట్రంలో సంపాదించిన సొమ్మును వారు విదేశాల్లో ఎలా పెడతారు ? అని ప్రశ్నించారు. దేశ భక్తి ప్రజలకేనా ? పెట్టుబడిదారులకు లేదా ? అని అడిగారు. విదేశాల్లో తాకట్టు పెట్టడానికా దేశ భక్తి ? ప్రజల కోసం-దేశాభివృద్ధి కోసమా దేశ భక్తి ? చెప్పాలని నిలదీశారు. ఇక్కడ పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి ఇతర దేశాలకు పంపడం శోచనీయమన్నారు. ప్రజలపై ఎలాంటి భారాలను వేయబోనని చెప్పిన సీఎం చంద్రబాబు ? దాంతోపాటు ప్రకృతి వనరులను కాపాడాలని, కార్పొరేట్లపై భారం వేసి ఆ రాయితీలను ప్రజలకు ఇవ్వాలని అన్నారు. అప్పుడు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ఉపాధి పెరుగుతుందని, అప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్

**పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై వివరణ**

**రాష్ట్రంలో 20లక్షల ఉదయోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం**

**మీడియాతో మాట్లాడుతూ లోకేశ్ వెల్లడి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(సాక్ష్యం): రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. దిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.. 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం అని వివరించారు. ఇకపోతే కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని



కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుందన్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వం తరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో ఇతర మతాచారాలు పాటించేవారిని తప్పించడం సాధారణమనని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తాం. ఫీడ్ బ్యాంక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశా. ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా దెబ్బతింది. వైకాపా పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు తగ్గారు. ఐదేళ్లలో 45 లక్షల నుంచి 32 లక్షలకు పిల్లలు తగ్గిపోయారు' అని లోకేశ్ వివరించారు.

# మళ్లీ అధికారం ఇక వైసిపిదే

30 ఏళ్లపాటు మనకు తిరుగు లేదు: కార్యకర్తలకు జగన్ భరోసా



అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు..

దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు.

బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తుపెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు. అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేకపోయిండవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. దీంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. అయినా తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. సంఖ్య బలం లేకుండా ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించే వరకు తనతోపాటు తన పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీలో అడుగు పెట్టమని వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైఎస్ జగన్.. ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను గెలుచుకొంది. దీంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్.. అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అదీకూడా ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన ఆయన.. సీఎం కాగానే మాటతప్పి మడం తిప్పేశారు.

## జగన్ రెండో వర్షన్ పేరుతో కలలు

### కార్యకర్తలను నమ్మించేందుకు డ్రామాలు
### మండిపడ్డ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన రెండో వెర్షన్ 'జగన్ 2. మొదలైందంటూ చేసిన వ్యాఖ్యలపై నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. జగన్ 2 కాస్తా 'పాయింట్ 5'గా మారిపోతుందేమో చూసుకోవాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2.అనేది జగన్ చివరి వెర్షన్ కాబోతోందని సోమిరెడ్డి అన్నారు. ఏపీ ప్రజలు ఫ్యాన్ పార్టీ అధినేతను ఇక నమ్మే ప్రసక్తే లేదని ఆయన చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు భరోసా కలిగిందని చెప్పుకొచ్చారు. లండన్ నుంచి దిగగానే జగన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిన జగన్.. వైసీపీ కార్యకర్తల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని చెప్పుకొచ్చారు.

కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరని, టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేశ్ కొత్తకొత్త ఆలోచనలు చేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన పార్టీ కార్యకర్తలను వదిలేసి ప్యాలెస్‌లు కట్టించుకుంటూ సమయం గడుపుతున్నారని సోమిరెడ్డి ధ్వజమెత్తారు. నలుగురు ఉండే కుటుంబానికి లక్షల చదరపు అడుగుల ప్యాలెస్‌లు ఎందుకంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న జగన్ రెడ్డి.. కూటమి నేతల సంగతి చూస్తాననంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. 16 నెలలు జైల్లో తోడున్న ఏ-2 విజయసాయిరెడ్డే జగన్‌ను వదిలేసిన తర్వాత ఇక ఆయన్ను నమ్మేదెవరంటూ చురకలు అంటించారు.వైసీపీ కార్యక్రమాలకు కార్యకర్తలు రాకపోవడంతో ఆ పార్టీ అధినేత జగన్ కొత్త డ్రామాలు మొదలుపెట్టారని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. ఐదేళ్లుగా కార్యకర్తల గొంతు కోశానని ఆయనే స్వయంగా ఒప్పుకున్నారని, ఇప్పుడు మళ్లీ కార్యకర్తల జపం మె?దలుపెట్టారని మండిపడ్డారు. జగన్ టూరిస్ట్ పాత్ర పోషిస్తూ పార్టీ శ్రేణులకు నాలుగు మాటలు చెప్పి వెళ్లిపోతున్నారని రవినాయుడు చెప్పుకొచ్చారు. ఏపీవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు టీడీపీకే వరించాయని, ఇక వైసీపీ పనైపోయిందనే ఎద్దేవా చేశారు. జగన్ గుండెకాయ, తలకాయ, కుడి భుజం, ఎడమ భుజం అందరూ వైసీపీకి రాజీనామాలు చేశారని చెప్పారు. తనను నమ్మాలంటూ ఇప్పుడు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. నమ్మిన వారి గొంతు కోసిన జగన్‌ను ఎవరూ నమ్మడం లేదని, ఎన్ని పాయింట్లు పెట్టుకున్నా జగన్ పక్కన నిలబడే వారు లేరని చెప్పుకొచ్చారు. ఇప్పుడైనా మానవత్వంతో జగన్ ఆలోచన చేస్తే ఆయనకే మంచిదని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు.

## జగన్ హయాంలో మద్యం అక్రమాలపై విచారణ

### విజయవాడ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సిట్

అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): ఏపీలో 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు జరిగిన మద్యం అక్రమాలపై సిట్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో సిట్‌ను నియమించింది. మద్యం అమ్మకాలకు సంబంధించి సిట్‌కు అవసరమైన పూర్తి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి. దర్యాప్తు బృందం.. సీఐడీ చీఫ్ ద్వారా ప్రతి 15రోజులకోసారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సిట్‌లో సభ్యులుగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ కొల్లి శ్రీనివాస్, సీఐడీ ఏఎస్పీ శ్రీహరిబాబు, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శివాజీని నియమించారు. సీఐడీ డీఐజీ ఆధ్వర్యంలోనే సిట్ పనిచేస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ బృందానికి పూర్తి అధికారాలు కల్పించారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించి రూ.90వేల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయన్నది అభియోగం. నగదు లావాదేవీలతో పాటు హోలో గ్రామ్‌ల వ్యవహారంలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

### బడ్జెట్ సమావేశాలు.పలు సమస్యలపై చర్చ

అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతో పాటు పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కేబినేట్ మీటింగ్‌కు హాజరు అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు.

## భీమిలి బీచ్‌లో అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం

### నివేదిక ఇవ్వాలని అధికారులకు హైకోర్టు ఆదేశం

అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విశాఖలో సీఆర్‌జెడ్ నింబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరపడంపై హైకోర్ట్ సీరియస్ అయ్యింది. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి చేసిన నిర్మాణాలపై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. అక్రమ నిర్మాణాలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అధికారులపై హైకోర్ట్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. నేహారెడ్డి చేస్తున్న నిర్మాణాలు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయా.. ఒకవేల ఉంటే దాన్ని తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని సీఆర్‌జెడ్ అధికారులను అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. అయితే తాము అడిగినప్పటికీ ఇంత వరకు సీఆర్‌జెడ్ అధికారులు నివేదిక ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతో సీరియస్ అయిన హైకోర్టు.. విశాఖ జిల్లా కలెక్టర్, విశాఖ కమిషనర్, సీఆర్‌జెడ్ మెంబర్ సెక్రటరీలతో కమిటీని నియమించింది. భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరిగాయా.. నిర్మాణాలు జరిగితే ఎప్పుడు చేశారు.. వాటికి సంబంధించిన వివరాలు వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్ట్ ఆదేశాలు చేసింది. సిన్సియర్ అధికారులతో పరిశీలన చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలను కూల్చివేయాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఆదేశించింది. నివేదిక ఇవ్వని పక్షంలో వచ్చే వారం కమిటీలో ఉన్న అధికారులు కోర్ట్ ముందు హాజరుకావాలని ధర్మాసనం ఆదేశాల్లో పేర్కొంది. విచారణ నివేదికను కూడా కోర్టు ముందు ఉంచాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేశారు. వచ్చే వారానికి కేసు విచారణ వాయిదా పడింది.

# అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

### అక్రమంగా ఉంటున్నారన్న కారణంగా 205మంది రాక
### ట్రంప్ ఆదేశాలతో సైనిక విమానంలో తరలింపు
### నేరస్థుల్లా సంకెళ్లు వేసి పంపడం అవమానం
### ఇది భారతదేశ ప్రతిష్టకు భంగకరం
### భారతీయులను వెనక్కి పంపించడంపై కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(సాక్ష్యం): చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 205 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17.. బుధవారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం.. కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి



తెలిసిందే. వీరంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. అయితే, వీరిని అదుపులోకి తీసుకునేందుకు స్వదేశంలో ఎలాంటి ఆదేశాలు లేవని సమాచారం. అవసరమైన తనిఖీల అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి బయటకు పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు దిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకారం.. 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు.. 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. అక్రమవలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమందిని సైనిక విమానాల్లో గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు తరలించింది. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నవిషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. అక్కడి భారతీయుల చేతికి సంకెళ్లు వేసి..వారిని నేరస్థులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవర్ ఖేడా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. 2013లో న్యూయార్క్‌లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి..అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తించినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని కలవడానికి అప్పటి యూపీఏ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు. యూఎస్ ఎంబసీకి ఇచ్చిన అనేక ప్రోత్సాహకాలను భారత్ ఉపసంహరించుకుందని పేర్కొన్నారు. కాగా అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులను తీసుకువస్తున్న ఈ విమానం మొదటిది కాదని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. వాస్తవాలు బయటకు రాకుండా భాజపా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా 1100 మంది భారత అక్రమ వలసదారులను అమెరికా నుంచి బహిష్కరించారని..కానీ వారి వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. 2022 నాటికి యూఎస్‌లో 725,000 మంది భారతీయ అక్రమ వలసదారులు ఉన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయని చెప్పారు. అక్రమవలసదారులపై మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడ అక్రమంగా ఉంటున్న విదేశీ వలసదారులను స్వదేశాలకు పంపుతున్నారు.

# సంగారెడ్డిని డంపింగ్‌యార్డు చేసే కుట్ర

### జీహెచ్ఎంసీ తీరుతో కలుషితం కానున్న గ్రామాలు
### నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఉద్యమం
### మెదక్ భాజపా ఎంపీ రఘునందన్ రావు హెచ్చరిక

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): సంగారెడ్డిని మరో జవహర్‌నగర్ డంపింగ్ యార్డుగా మార్చాలని కుట్ర జరుగుతోందని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. సంగారెడ్డి రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ కలిసి అక్కడి భూములను కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిశ్రమల వ్యర్థాలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. జిన్నారం, పారా నగర్ గ్రామాలను డంపింగ్ యార్డులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వమే చెత్తశుద్ధి కోసం 150 ఎకరాలు కేటాయించిందని అధికారులు చెబుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లో వ్యవహరిస్తోందన్నారు. రాత్రికి రాత్రే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. పట్టణాల చెత్తను గ్రామాలకు తరలిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శుద్ధి పేరుతో నల్లవల్లి ఫారెస్ట్ లో రోజుకి వంద లారీల చెత్త పోసేందుకు జిహెచ్ఎంసి ప్లాన్ చేస్తుందని విమర్శించారు. నలవల్లిలో చెత్త శుద్ధి పనులు ఆపకుంటే అధికారులకు భౌతిక దాడులు తప్పవని జీహెచ్ఎంసీకి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్, రంగారెడ్డి అయిపోయింది ఇప్పుడు పఠాన్ చెరువు మీద పడ్డారా?. అని ప్రశ్నించారు. పట్నం చెత్తను పల్లెలో వేస్తానంటే ఊరుకోబోమని హెచ్చరించారు. దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటున్నారని ఫైర్ అయ్యారు. పటాన్ చెరువు ప్రాంతం ఇప్పటికే కంపెనీలతో కలుషితం అయ్యిందన్నారు. 2015 లో అప్పటి ప్రభుత్వం దీనికి పర్మిషన్ ఇచ్చిందని రెవిన్యూ అధికారులు చెప్తున్నారు. . అరెస్ట్ చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలి.. పచ్చని అడవుల్లో చెత్త వేసి భూములు కలుషితం చేస్తామంటే ఊరుకునేది లేదు. దీన్ని ఉపసంహరించుకోకుంటే నిరసనకు దిగుతాం. పోలీసులతో ప్రజలను బయటపెట్టి పనులు చేపట్టడం సరికాదు . పోలీస్ పహారాలో వేస్తున్న రోడ్లను.. చేస్తున్న పనులను వెంటనే ఆపాలి. లేదంటే ఇక్కడి నుంచి నేరుగా అక్కడికి బయల్దేరుతామని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మొయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు.

ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ / బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకొని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు.

## గడపడగపకు కార్యక్రమం నిలిపివేత

అమరావతి,ఫిబ్రవరి5(సాక్ష్యం): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ప్రణాళికా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పార్టీ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వైకాపా.. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసింది. ఎన్నికలకు ఏడాది ముందు ఈ కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల విభాగం చర్యలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## టిటిడిలో హిందూయేతర ఉద్యోగుల తొలగింపు

### 18మందిపై చర్యలకు ఛైర్మన్ ఆదేశాలు

తిరుమల,ఫిబ్రవరి5(సాక్ష్యం): హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించిన వారిపై చర్యలకు తితిదే సిద్ధమైంది. 1989 ఎండోమెంట్ యాక్ట్ 1060 మేరకు హిందూమత సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసి తితిదేలో ఉద్యోగం పొందిన కొందరు అన్యమతాలను అనుసరిస్తున్నట్లు గుర్తించారు. 18 మందిపై క్రమశిక్షణ చర్యలకు తితిదే ఆదేశాలు జారీ చేసింది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది నవంబరు 18న తితిదే బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు చర్యలు తీసున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం

### ఈ కేసులో నిందితుడి కుమారుడిపై కేసు
### పోలీసు అధికారులపైన కేసు ఫైల్

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. అలాగే పలువురు పోలీసు అధికారులపైనా కేసు ఫైల్ అయ్యింది. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు జైల్లో చైతన్య తమను కలిసి మభ్యపెట్టినట్లు గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు దస్తగిరి. వివేకా కేసులో కేవలం బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అపద్దాలు చెప్పాల్సి వచ్చిందని.. చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేస్తే రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య మభ్యపెట్టినట్లు అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా చైతన్య రెడ్డితో పాటు అప్పట్లో కేసు నమోదు చేయకుండా నిందితులకు సపోర్టు చేయమని తనపై ఒత్తిడి తెచ్చిన పోలీసు అధికారులపైనా దస్తగిరి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై పులివెందుల పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారు. కాగా.. 2023 నవంబర్‌లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న సమయంలో చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి తనను బెదిరించాడంటూ పలు మార్లు మీడియాకు తెలిపారు దస్తగిరి. అంతే కాకుండా సీబీఐ, జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశారు. మొత్తానికి దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదుపై ఎట్టకేలకు చైతన్య రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చైతన్య రెడ్డితో పలువురు పోలీసులు అధికారులపై కూడా కేసులు నమోదు అయ్యాయి.అయితే గతంలో దస్తగిరి ఫిర్యాదును తప్పుబట్టారు చైతన్య. కేవలం మెడికల్ క్యాంపు కోసమే జైలు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. తనతో పాటు జైలు అధికారులు, వైద్యాధికారులు ఉన్నట్లు తెలిపారు. తాను నిజంగా జైలుకు బెదిరించడానికే వెళ్లి ఉంటే అప్పుడే ఎందుకు ఫిర్యాదు చేయాలేదని అప్పట్లోనే చైతన్య రెడ్డి ప్రశ్నించారు. దస్తగిరిది అంతా క్రిమినల్ మైండ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. మరి ఇప్పుడు తాజాగా పోలీసులు కేసు నమోదు చేయడం పట్ల చైతన్య రెడ్డి ఏ మేరకు స్పందిస్తారో చూడాలి. మరోవైపు దస్తగిరిని బెదిరించారంటూ ఆరోపణలు ఎదుర్కుంటున్న చైతన్య రెడ్డికి గతంలో సుప్రీం కోర్టు నోటీసులు కూడా జారీ చేసింది.

## డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే రూ. 10 కోట్లు ఇస్తా : నారా లోకేశ్

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో ఒక్క క్లిక్ తో 161 సేవల్ని అందించే విధంగా మెటాతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో తొలి విడతలో 161 సేవలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో వీటిని 500 సేవలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వాట్సాప్ సేవల పేరుతో కష్టమర్ల డేటా చౌర్యానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసిందని విపక్ష వైసీపీ ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో స్పందించారు. వాట్సాప్ లో పౌర సేవల్ని అందుబాటులోకి తెస్తే డేటా చౌర్యం పేరుతో వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మాట్లాడారు. ఎక్కడైనా డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే 10 కోట్లు కానుకగా ఇస్తానని లోకేష్ ప్రకటించారు. అంతే కాదు ఈ మొత్తం ప్రభుత్వం నుంచి కాకుండా తన సొంత డబ్బులు చెక్ రూపంలో ఇస్తానని సవాల్ చేశారు. వాట్సాప్ ద్వారా డేటా చౌర్యం జరుగుతోందన్న ఆరోపణలు నిరూపించాలని వైసీపీ నేతలకు ఆయన ఛాలెంజ్ చేశారు. పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..! వాట్సాప్ గవర్నెన్స్‌పై కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నారా లోకేష్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పౌర సేవల్ని అన్ని ప్లాట్ పామ్స్ పై తీసుకురావాలని ఆయన సూచించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వైష్ణవ్ సూచన మేరకు త్వరలో డిజీ లాకర్‌లో అన్ని సర్టిఫికెట్లు దాచుకునేలా మరో ఒప్పందం చేసుకోబోతున్నట్లు లోకేష్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో చాలా ప్రభుత్వాలు వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందించడంపై ఆసక్తి చూపుతున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు గతంలో విపక్ష నేతగా ఉండగా చంద్రబాబును చేయని తప్పుకు 52 రోజులు జైల్లో పెట్టిన వాళ్లు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా తాను తప్పు చేస్తే ఊరుకుంటారా అని లోకేష్ ప్రశ్నించారు. తమకు వైసీపీలా ప్రజల డేటా అక్కర్లేదని లోకేష్ తెలిపారు. తమకు ఓటర్ లిస్ట్ చాలని, అది కూడా పబ్లిక్ డాక్యుమెంటేనని లోకేష్ గుర్తుచేశారు.

## మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

### ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత

హైదరాబాద్,ఫిబ్రవరి5(సాక్ష్యం): కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

## వైద్యం వికటించి యువకుడి మృతి

సాక్ష్యంన్యూస్ ఫిబ్రవరి05 దంతాలపల్లి(తొర్రూరు) ప్రతినిధి:
తోర్రుర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో దారుణం నెలకొన్నది.వివరాల్లోకి వెళితే దాసరోజు సిద్దు (16) అనే యువకుడు జలుబు చేసింది అని తోర్రుర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్



హోమ్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యనిమిత్తమునకై రాగ వైద్యుడు వేసిన ఇంజెక్షన్ తో వైద్యం వికటించి యువకుడు మృతి చెందాడని యువకుని బంధువులు డెడ్ బాడీతో ఆందోళనకు దిగారు. సమాచారం అందినవెంటనే పోలీసులు హాస్పిటల్ కి చేరుకుని జరిగిన విషయాన్ని తెలుసుకుంటున్న సమయాన డాక్టర్ పారిపోతుండగా పట్టుకొని చితక బాదిన మృతుని బంధువులు. అల్లర్లు జరగకుండా భద్రతాపరంగా హాస్పటిల్ చేరుకున్న సిఐ, ఎస్సైలు, కానిస్టేబుల్లతో భారీ బందోబస్తుగా హాస్పిటల్ లో ఏర్పాటు చేశారు.

## క్యాలండర్ ఆవిష్కరించిన పీసీసీ చీఫ్

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 5 :
నిజామాబాద్ జిల్లా యువజన సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన క్యాలండర్ ను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు.





గాంధీభవన్లో నిజామాబాద్ మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. క్యాలండర్ తయారు చేయించడంపై అభినందించారు. జిల్లాలో యువజన సంఘం పరిస్థితిపై పీసీసీ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు ప్రమాదాలు

### ఎస్ఐ రాజ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 5 05)
నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగానే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు . బుధవారం ఏడూల్ల బయ్యారం క్రాస్ రోడ్డులో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారుల పైన కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ని బంధనలు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అతివేగంగా, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని సూచనలు చేశారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## స్పర్శ లేప్రోసిపై అవగాహనా..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 05)
స్పర్శా లెప్రసిపై అవగాహన ఉద్యమ కార్యక్రమం నిర్వహించినట్లు లెప్రసీ



నోడల్ పర్సన్ రాంప్రసాద్ తెలిపారు. బుధవారం మణుగూరు మండలం పైలెట్ కాలనీలో స్పర్శ లెప్రసి అవేర్నెస్ పై స్లొగన్స్ చేస్తూ ప్రతిజ్ఞ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి మైకో బ్యాక్టీరియం లేప్రే అనె బ్యాక్టేరియా వలన వస్తుందన్నారు.ఈ వ్యాది చర్మానికి, నరాలకు సోకుతుందని,చర్మం పై ఎటువంటి రాగి రంగు మచ్చలున్న, స్పర్శ లేకున్నా ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కుమారి, నాగమణి , తదితరులు,పాల్గొన్నారు.

## కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 5 (సాక్ష్యం):
గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను





ఆదేశించారు.
బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశిలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79 బిపిఎల్ గృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యవసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు నన్ను నిర్దోషిగా తేల్చింది

### నా న్యాయపోరాటం గెలిచింది
### మంచి కథా బలం వున్న సినిమాలని నిర్మిస్తాను: నిర్మాత శింగనమల రమేష్ బాబు

హైదరాబాద్,సాక్ష్యం:
'నేనొక ఫిల్మ్ ఫైనాన్షియర్ని. సినిమా అంటే పాషన్ తో నిర్మాతగా మారాను. సినిమా నాకు తల్లి లాంటిది. మహాబలిపురంలో ఉన్న నా 10 ఎకరాల స్థలాన్ని ఒకరికి తెలియకుండా మరొకరికి.. ఇలా పలువురు వ్యక్తులకు అమ్మానని నాపై కేసు పెట్టారు. 14 ఏళ్ల పాటు న్యాయ పోరాటం చేశాను. అది తప్పుడు కేసని తేలింది. న్యాయస్థానం నన్ను నిర్దోషిగా తేల్చింది. తప్పుడు కేసులు కోర్టు ముందు నిలబడవు. నా న్యాయపోరాటం గెలిచింది'అన్నారు నిర్మాత శింగనమల రమేష్ బాబు. 'కొమరంపులి', 'ఖలేజా' లాంటి బిగ్ స్టార్ చిత్రాలని నిర్మించిన ఆయన ఓ కేసు నిమిత్తం 14 ఏళ్ల పాటు న్యాయపోరాటం చేశారు. ఈ కేసును విచారించిన కోర్టు ఇటీవల ఆయన్ని నిర్దోషిగా తేల్చి, కేసు కొట్టి వేసింది. ఈ క్రమంలోనే ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.



**రమేష్ బాబు గారు.. మీపై కేసు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనుకుంటున్నారు?**

-నాకు ఎలాంటి కక్ష సాధింపులు లేవు. ఏదైనా న్యాయపరంగానే పోరాటం చేస్తా.

**భవిష్యత్ లో సినిమాల్లో కొనసాగుతారా ?**

-నేనొక ఫిల్మ్ ఫైనాన్షియర్ని. సినిమా అంటే పాషన్ తో నిర్మాతగా మారాను. సినిమా నాకు తల్లి లాంటిది. భవిష్యత్తులోనూ ఇదే రంగంలో కొనసాగుతా. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిద్దరూ హీరోలుగా చేశారు. హిట్ అందుకున్నారు. ఇప్పుడు డైరెక్షన్ రైటింగ్ చేయాలని అనుకుంటున్నారు. నేను కూడా నిర్మాతగా చేస్తా. ఫైనాన్షియర్గా చేస్తాను.

**మీ మీద కేసు పెట్టింది ఎవరు? వాళ్లకు సినీ రంగంతో సంబంధం ఉందా?**

-నాపై కేసు పెట్టిన వాళ్లు ఇండస్ట్రీ చెందిన వారు కాదు.

**అగ్ర హీరోల చిత్రాలను నిర్మించి నష్టపోయారా?**

-అప్పట్లో సినిమాలు ఆరు నెలలు, లేదా సంవత్సరంలోగా పూర్తయ్యేవి. కానీ నా దురదృష్టం కొద్ది నేను తెరకెక్కించిన కొన్ని పెద్ద హీరోల చిత్రాలు దాదాపు మూడేళ్ల సమయం చిత్రీకరణలోనే గడిచిపోయింది. అందుకు చాలా కారణాలు ఉన్నాయి. ఆ రెండు చిత్రాలకు రూ.100 కోట్ల వరకూ నష్టపోయా.

**అసలు మీపై పెట్టిన కేసు ఏమిటి?**

-రూ.14 కోట్లు మోసం చేశానని నా మీద అభియోగం. మహాబలిపురంలో ఉన్న నా 10 ఎకరాల స్థలాన్ని ఒకరికి తెలియకుండా మరొకరికి.. ఇలా పలువురు వ్యక్తులకు అమ్మానని కేసు పెట్టారు. సుదీర్ఘంగా న్యాయ విచారణ జరిగింది. న్యాయస్థానం నన్ను నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికీ ఆ ఆస్తులు నా పేరు మీదే ఉన్నాయి.

**మీ స్టోరీనే సినిమా కథలా వుంది.. సినిమా చేసే అవకాశం ఉందా ?**

-వెబ్ సిరిస్ చేస్తే వెయ్యి ఎపిసోడ్ పెట్టొచ్చు. అయితే నా కథ ఎవరు చూస్తారు(నవ్వుతూ)

**ఫైనాన్స్ బిజినెస్ ఎంత లాభదాయకం ?**

-మేము సంపాదించింది ఫైనాన్స్ బిజినెస్ వలనే. నాన్న గారి నుంచి అది నాకు వచ్చింది. ఐతే సినిమా మేకింగ్ అనేది ఎప్పటికీ ఓ జూదమే. ఆ గ్యాంబ్లింగ్ వలనే నాకు రెండు సినిమాల్లో వందకోట్లు పోయింది. అయితే ప్రజెంట్ సినిమా నిర్మాణం బావుందని వింటున్నాను. నిర్మాతకు పది రూపాయలు మిగులుతాయని బయట అంటున్నారు.

**ఈ జర్నీలో మీరు నేర్చుకున్న పాఠం ?**

-24 క్రాఫ్ట్స్ మన గ్రిప్ లో ఉన్నప్పుడే సినిమా తీయాలి.
ఖలేజా సినిమాకి సి కళ్యాణ్ గారు ఒక పార్టనర్ కావడానికి కారణం ?
-కాదండీ. నా డబ్బుతో ఆయన సినిమా పూర్తి చేశారు. కష్టాల్లో వున్నప్పుడు నాకు దేవుడే సపోర్ట్ గా వున్నారు.

**ఎలాంటి సినిమాలు చేయాలని వుంది ?**

-కథనే నా హీరో. కథని నమ్ముకొని సినిమా చేస్తాను. పెద్దసినిమాలు, కంటెంట్ బేస్డ్ సినిమాలు అన్ని రకాల సినిమాలు చేయాలని వుంది. తర్వలోనే ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ వుండే అవకాశం వుంది.

- ఆల్ ది బెస్ట్ .. థాంక్ యూ

## మనుగుట్ట గ్రామాన్ని దత్తత తీసుకున్న 141 బిఎన్ సిఆర్పిఎఫ్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,(ఫిబ్రవరి 05)
భద్రాచలం లోని మనుగుట్ట గ్రామాన్ని యూనిట్ 141 బి ఎన్, సి ఆర్




పి ఎఫ్ బుధవారం దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తికోయ కమ్యూనిటీకి చెందిన 242 మంది గ్రామస్తులకు అండగా నిలవడం జరిగిందని తెలిపారు. అనంతరం141 బిఎన్, సి ఆర్ పి ఎఫ్, ఎస్ఎంఓ డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి వైద్యా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గ్రామీణులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారన్నారు . సామాజిక బాధ్యత పట్ల అంకిత భావంతో సేవలందించి ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడానికి అండగా నిలవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సబ్ ఇన్ స్పెక్టర్ గణేష్ , మడివి ఆయతయ్య మనుగుట్ట గ్రామ ప్రధాన్, తదితరులు ,పాల్గొన్నారు.





## గృహహింస నుండి మహిళలకు రక్షణ చట్టం

- చట్టం ముందు అందరూ సమానత్వమే
- స్త్రీలు.పిల్లలకు ప్రత్యేక నిబంధనలు
- ములుగు యువ అడ్వకేట్ ప్రణయ్ ప్రసాద్



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 05 (సాక్ష్యం):
భారత రాజ్యాంగంలోని 14, 15, 16, మరియు 39 అధికరణలు స్త్రీ పురుషులకు సమానత్వానికి హామీ ఇస్తున్నాయి ములుగు యువ అడ్వకేట్ ప్రణయ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు పిల్లలకు హక్కులు నియమ నిబంధనలను పై మాట్లాడారు . ఈ కథనాలు వీటికి సంబంధించిన నిబంధనలను కలిగి ఉన్నాయి: చట్టం ముందు సమానత్వం : ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వం . చట్టం యొక్క సమాన రక్షణకు హామీ ఇస్తుంది. వివక్ష నిషేధం : ఆర్టికల్ 15 లింగం, మతం, జాతి, కులం లేదా పుట్టిన ప్రదేశం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది. మహిళలు. పిల్లలకు ప్రత్యేక నిబంధనలు : ఆర్టికల్ 15(3) రాష్ట్రం స్త్రీలు పిల్లల కోసం ప్రత్యేక నిబంధనలను చేయడానికి అనుమతిస్తుంది.

**సమాన అవకాశాలు :**
ఆర్టికల్ 16 ఉపాధి ప్రభుత్వ కార్యాలయ విషయాలలో సమాన అవకాశాలకు హామీ ఇస్తుంది. సమాన పనికి సమాన వేతనం : ఆర్టికల్ 39(డి) స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం హామీ ఇస్తుంది.

**వివరణ:**
భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 నుండి 18 వరకు సమానత్వ హక్కును హామీ ఇస్తుంది. సమానత్వ హక్కు అనేది భారత ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కు మూలస్తంభం. సమానత్వం అనేది రాజ్యాంగంలోని ప్రాథమిక లక్షణమని, సమానత్వాన్ని అసమానంగా చూడడం రాజ్యాంగ ఉల్లంఘనేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 2005 (DV చట్టం) భారతీయ పార్లమెంట్ ఆమోదించిన చట్టం. ఈ చట్టం, భార్యలు, లైవ్-ఇన్ భాగస్వామిలు, దత్తత తీసుకున్న సోదరీమణులు, తల్లులతో సహా మహిళలకు రక్షణ కల్పిస్తుంది.

**ఈ చట్టం గురించి కొన్ని వివరాలు:**
ఈ చట్టం 26 అక్టోబరు, 2006 నుండి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం, భారతీయ చట్టంలో మొదటిసారిగా గృహ హింసను నిర్వచించింది. ఈ చట్టం కింద, శారీరక, లైంగిక, శబ్ద, భావోద్వేగ, ఆర్థికపరమైన దుర్వినియోగం లేదా దుర్వినియోగం బెదిరింపులను గృహ హింసగా నిర్వచించారు. ఈ చట్టం కింద, బాధితులు రక్షణ అధికారి లేదా మరేదైనా వ్యక్తి ద్వారా మేజిస్ట్రేట్కు దరఖాస్తు చేసుకోవచ్చు.పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం మరియు పరిహారం) చట్టం, 2013, దీనిని POSH చట్టం అని కూడా పిలుస్తారు, ఇది పనిచేసే ప్రదేశంలో లైంగిక వేధింపుల నుండి మహిళలను రక్షించే చట్టం . ఇది డిసెంబర్ 9, 2013 నుండి అమల్లోకి వచ్చింది.


**POSH చట్టం ఏమి చేస్తుంది?**
లైంగిక వేధింపులను ప్రతికూలమైన పని వాతావరణాన్ని సృష్టించే అవాంఛనీయ ప్రవర్తనగా నిర్వచిస్తుంది ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ప్రభుత్వేతర సంస్థలతో సహా అన్ని కార్యాలయాలకు వర్తిస్తుంది 10 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న యజమానులు అంతర్గత ఫిర్యాదుల కమిటీ (IC)ని ఏర్పాటు చేయవలసి ఉంటుంది ఫిర్యాదులను దాఖలు చేయడం, విచారణలు నిర్వహించడం మరియు కేసులను పరిష్కరించడానికి ఒక ప్రక్రియను అందిస్తుందిచిత్తశుద్ధితో దాఖలు చేసే ఫిర్యాదుదారులపై ప్రతీకార చర్యలను నిషేధిస్తుంది POSH చట్టం ఎలా పని చేస్తుంది? కార్యాలయంలో IC లేకపోతే, ఫిర్యాదులను నిర్వహించడానికి జిల్లా అధికారి స్థానిక కమిటీ (LC)ని ఏర్పాటు చేస్తారు. ఫిర్యాదును దాఖలు చేయడానికి సరైన సమయ పరిమితి సంఘటన జరిగిన మూడు నెలల తర్వాత, కానీ IC మినహాయింపులను పరిగణించవచ్చు POSH చట్టాన్ని పాటించని కంపెనీలు జరిమానాలను ఎదుర్కోవచ్చు అన్ని తెలిపారు.

## ఉచిత శిక్షణ దరఖాస్తుకు ఈ నెల 9 చివరి తేది

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 05 (సాక్ష్యం)
ఆర్ ఆర్ బి. ఎస్ ఎస్ సి. బ్యాంకింగ్ రిక్రుమేంట్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణకు ఈ నెల 9 వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ Dr. M.P.V. Prasad ఒక ప్రకటనలో తెలిపారు.
అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in అన్ లైన్ ద్వారా ఈ నెల 9 వ తేది లోగా దరఖాస్తు చేసుకోవచ్చని అయన సూచించారు. అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామిన ప్రాంతాల్లో రూ. 1,50,000/- పట్టణ ప్రాంతాల్లో రూ. 2,00,000/-మించ కూడదని అయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లో పొందిన మార్కుల ఆధారంగా, అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు ఈ నెల 12 నుండి 14 వ తేది వరకు సర్టిఫికేట్ వేరిఫికేషణ్ ఉంటుందని, 15 వ తేది నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని అయన తెలిపారు. మరిన్ని వివరాలకు 0870-25711952 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

## ఇన్సూరెన్స్ చెక్ అందించిన బ్యాంక్ మేనేజర్

నవీపేట, సాక్ష్యం, ఫిబ్రవరి 5 :
ఎస్ బి ఐ లో ఇన్స్యూరెన్స్ చేయించుకున్న వ్యక్తి సతీమణికి బినోల ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ రూ.4.56 లక్షల చెక్ ను అందించారు. లింగాపూర్ గ్రామ వాస్తవ్యురాలు వేముల రాజమణి %ఒ/శీ% బాల్ రాజ్ గార బినోల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో జనరల్ ఇన్సూరెన్స్ చేసుకున్నారు. క్లెయిమ్ చెక్కు రీజినల్



మేనేజర్ మహేశ్వర్ కొల్లేటి బినోల బ్యాంక్ మేనేజర్ సుద్దాల అశోక్ చేతుల మీదుగా 4,55,772 రూపాయల చెక్కును వేముల రాజమణికి అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్స్యూరెన్స్ చేసుకోవాలని కోరారు. ఎస్ బి ఐ బ్యాంక్ లో ఇన్స్యూరెన్స్ తక్కువ చెల్లింపులకే ఉంటుందని, ఖాతాదారులు ప్రతి ఒక్కరూ అతి తక్కువ ఖర్చుతో ప్రీమియం చెల్లించవచ్చు అన్నారు. ఇది కుటుంబాలకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 05)
ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీ స్త్రీల వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎంత మంది ఉన్నారో ,ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపర్డెంట్ సరళ, సిబ్బంది , తదితరులు,పాల్గొన్నారు.



## బేటి బచావో బేటి పడావో..

– మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 5:
బేటి బచావో బేటి పడావోలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం నుండి ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వరకు టూ వీలర్





వెహికల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, ఎంవిఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పద్మావతి,లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిణి మంజుల, పోలీస్ డిపార్టుమెంటు శాఖ షి టీమ్స్, సిడిపివోలు, సూపర్ విసోర్స్ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు మహిళా,శిశు ,దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ నున్సి ఐసిపిఎస్ ,సఖి మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

జనగామ, ఫిబ్రవరి 05( సాక్ష్యం):-
జిల్లా కేంద్రంలోని 23వ వార్డు బీరప్ప గుడి దగ్గర ఆలకుంట వెంకటేష్ హఠాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 23వ వార్డు అధ్యక్షులు భూష పర్వతాలు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. తన మరణం తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది అని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండరాజు, మద్దూరి రాజేష్, ఎండి షాను, శ్రీకాంత్ మంగ, ఎండి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 5(సాక్ష్యం ):
బుధవారం మెదక్ మండలం పాతూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ ఆర్డీవో రమాదేవి తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి



అందుతున్న ఆహారం మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు . మంచినీటి డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారి ని, మరియు విద్యార్థులకు వడ్డి%శీ%చడానికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను నిత్యం తనిఖీలు చేయాలి...

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాల్ ఆదేశాలు...

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 5 :
సిడిపిఓ లు, సూపర్వైజర్లు క్షేత్ర పర్యటనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీ భవన నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీడీపీఓ లు, సూపర్వైజర్లు నెలలో కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా, పౌష్టికాహారం, బాలామృతం, బియ్యం తదితర సరుకుల స్టాకు రిజిస్టర్ లను పరిశీలించాలని, కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కొత్తగా నిర్మించే అంగన్వాడీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలించాలని సూచించారు.శిథిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నడుపకూడదని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ లకు స్వంత భవనాలు ఉండి విద్యుత్ సరఫరా లేని వాటికి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమున్న కేంద్రాలకు విద్యుత్ సరఫరాకు మీటర్ లను సరఫరా చేయాలనీ విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్ ను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఏఈఈ, సూపర్వైజర్ జాయింట్ తనిఖీ చేసి విద్యుత్ సరఫరా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీటి సరఫరాకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. వచ్చే వేసవి లోగా అన్ని కేంద్రాలకు నీటి సరఫరా అయ్యే విధంగా చూడాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సామ్ మామ్ పిల్లలపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు. రిపోర్టింగ్ సరిగా నమోదు చేయాలనీ తెలిపారు.

సూపర్వైజర్స్ పనితీరును, పర్యటనలను సిడీపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు పోషకాహారం సరఫరా లను తనిఖీ చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య ఎక్కువ గా నమోదు చేయడం , పిల్లల హాజరు తక్కువగా ఉండడం గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ ల పనితీరును మెరుగుపరచి పిల్లలు, బాలింతలు, గర్భిణీలు సంఖ్య పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ఏ.ప్రమీల, టాస్క్ ఎస్ఈ శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ లు దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రమేష్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సిడీపీఓ లు, సూపర్వైసర్స్, తదితరులు పాల్గొన్నారు.





# బీసీలమే కాంగ్రెస్‌ను గద్దె దించుతాం

## సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే కార్యాచరణ మొదలుపెడతాం..

## బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 5:
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగణన లెక్కలు మొత్తం తప్పులతడకగా ఉన్నాయని బీసీలు కాంగ్రెస్ ను గద్దె దించేందుకు సిద్ధమవుతున్నారని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు.. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను దెబ్బతీసి, ఈడబ్ల్యూఎస్ ను కాపాడుకునేందుకు బీసీల జనాభాను తక్కువ చేసి చూపించారని ఆయన అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి సమగ్రంగా వీటిని సమీక్షించి పూర్తిస్థాయిలో గణాంకాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం ఓసీల జనాభా శాతం పెరిగినప్పుడు, బీసీల జనాభా మాత్రం 52 శాతం నుంచి 46 శాతానికి ఎలా తగ్గుతుందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. బీహార్ ప్రభుత్వం కులగణన చేపట్టినప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులతో 26 సార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది కానీ అదే తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి కాంగ్రెస్ ను గద్దె దించేందుకు కార్యచరణతో గ్రామ గ్రామాన బీసీలకు జరిగిన అన్యాయంపై, కులగణనలో బీసీ లపై జరిగిన అవమానాలపై పోరాటానికి సిద్ధమవుతున్నామని శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు.. బీసీలకు రాజకీయాల్లో దక్కవలసిన వాటా దక్కేంతవరకు



పోరాటం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోసపూరిత మాటలతో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏకంగా బీసీల జనాభాను 21 లక్షలు తగ్గించి కుట్ర చేయడం విడ్డురంగా ఉందన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ల జనాభాను తక్కువ చేసి అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించేందుకు సమగ్ర కులగణన సర్వే ను ఉపయోగించుకున్నారని శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు..పార్టీలకతీతంగా బీసీ ఎమ్మెల్యేలు అందరూ ఒక తాటిపైకి వచ్చి సమగ్రకుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే పై నిలదీయాలన్నారు.. ఈ కాకి లెక్కల సర్వే తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ముందుకెళ్లి, 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థలకు వెళితే బీసీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడా కట్టుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.. సమగ్ర కుల గణన ద్వారా బీసీల లెక్కలు తెలిస్తే భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా ,సామాజికంగా, విద్య పరంగా, ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరుతుందని సంవత్సర కాలంగా ఎదురుచూసిన బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీనివాస్ సాగర్ మండిపడ్డాడు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే భయంతో తొందరపడి బీసీల లెక్కలు తప్పుగా చూపి అన్యాయం చేయొద్దని చెప్తూ కేంద్రంలో రాహుల్ గాంధీ చెబుతున్న మాటలకు తెలంగాణలో మీరు చేసిన సర్వేల తీరుకు ఎక్కడా పొంతన కుదరటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ ఆర్థిక కమిటీ అధ్యక్షుడు సదుర్ల చంద్రమోహన్, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ కోకన్వీనర్ విశ్వనాథం, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బీసీ సమాజ్ సభ్యులు యం.రఘు, గోపాల్,సాయి,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలకు ఇన్వర్టర్ బ్యాటరీ బహుకరణ

### రిటైర్డ్ ఉపాధ్యాయులు సమ్మెట లక్ష్మారెడ్డి ..

### కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల సిబ్బంది

వనపర్తి ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 5:
వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇన్వర్టర్ బ్యాటరీని బహూకరించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు సమ్మెట లక్ష్మారెడ్డి. బుధవారం హరిజనవాడ పాఠశాల అవసరాలను గుర్తించి ఆయన సహాయం అందించారు . ఇటీవల కరెంటు పోయిన సందర్భంలో కంప్యూటర్ హార్డ్ డిస్క్ డ్యామేజ్ జరిగిన విషయమై పాఠశాల ఉపాధ్యాయులు వాకిట రవికుమార్ తన గురువు గారైన సమ్మెట లక్ష్మారెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు గారికి విషయం తెలియజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన సమ్మెట లక్ష్మారెడ్డి పాఠశాలకు బ్యాటరీ ఇన్వర్టర్ ను ఐదువేల రూపాయలతో కొనుగోలు చేసి వారి చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా సమ్మెట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలుగువాడ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ రిటైర్డ్ అయ్యానని ప్రభుత్వ పాఠశాల పరిస్థితులు ఇబ్బందులు తనకు తెలుసునని ఆయన గుర్తు చేశారు. వాకిట రవికుమార్ మా శిష్యుడని తన దగ్గర చదువుకొని ఉపాధ్యాయులుగా ఎదిగారని కొనియాడారు . నా శిష్యుడు రవి కుమార్ హరిజనవాడ పాఠశాల సాయం కొరకు ఆయన నన్ను సంప్రదించారని కోరిన వెంటనే ఈ సాయం చేయుటకు నేను ముందుకు వచ్చానని ఆయన తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర చంద్రశేఖర్ సహోపాధ్యాయులు చిన్నయ్య, , వాకిట రవికుమార్, విజయభాస్కర్, వెంకట్రాముడు, రుక్కుద్దీన్ , అరవిందు , రంగన్న, శ్రీమతి వరలక్ష్మి, బాలస్వామి, నాగరాజు, శ్రీమతి




రంగనాయకమ్మ, సురేష్ కుమార్, సందీప్ మరియు పాఠశాల శ్రేయోభిలాషులు సమ్మెట లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇన్సూరెన్స్ చెక్ అందించిన బ్యాంక్ మేనేజర్...

నవీపేట, సాక్ష్యం, ఫిబ్రవరి 5 :
ఎస్ బి ఐ లో ఇన్స్యూరెన్స్ చేయించుకున్న వ్యక్తి సతీమణికి బినోల ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ రూ.4.56 లక్షల చెక్ ను అందించారు. లింగాపూర్ గ్రామ వాస్తవ్యురాలు వేముల రాజమణి , బాల్ రాజ్ గార బినోల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో జనరల్ ఇన్సూరెన్స్ చేసుకున్నారు. క్లెయిమ్ చెక్కు రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కొల్లేటి బినోల బ్యాంక్ మేనేజర్ సుద్దాల అశోక్ చేతుల మీదుగా 4,55,772 రూపాయల చెక్కును వేముల రాజమణికి అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్స్యూరెన్స్ చేసుకోవాలని కోరారు. ఎస్ బి ఐ బ్యాంక్ లో ఇన్స్యూరెన్స్ తక్కువ చెల్లింపులకే ఉంటుందని, ఖాతాదారులు ప్రతి ఒక్కరూ అతి తక్కువ ఖర్చుతో ప్రీమియం చెల్లించవచ్చు అన్నారు. ఇది కుటుంబాలకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం అంకెల గారడితో బీసీలను మోసం చేశారు

**తెలంగాణలో సునామీ వచ్చి బీసీలు తగ్గి ఓసీలు పెరిగారా...!!**

**గ్రామీణ ప్రాంతాలలో సర్వేలే నిర్వహించలేదు...**

**బీసీలకు రాజ్యాధికారాన్ని దూరం చేసేందుకే కుట్రలు**

**బిఆర్ఎస్ సర్వేలో 52 శాతం ఉన్న బీసీలు కాంగ్రెస్ సర్వే లో 46 శాతం ..**

**బీసీల కు అన్యాయం చేస్తే సహించం..**

**కుల గణన కమిటీ బాధ్యత పొన్నం ప్రభాకర్ కు ఇవ్వకుండా ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎలా ఇస్తారని మండిపాటు**

**భాజపా రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్**

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 5:
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కుల గణన నివేదిక తప్పుల తడకగా ఉందని, ఇది ముమ్మాటికీ బీసీలపై కుట్ర చేశారని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ మండిపడ్డారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను వంచించే కుట్ర చేస్తుందని అరోపించారు. మూడు కోట్ల 92 లక్షల జనాభా ఉన్న బీసీలను మూడు కోట్ల యాభై లక్షలు గా తక్కువ చేసి చూపించడంలో ఆంతర్యమేమిటి అన్నారు. తెలంగాణ లో సునామీ వచ్చి బీసీలు తగ్గి ఓసీలు పెరిగారా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల పోరులో ఎలాగైనా నెగ్గుకు రావాలనే కపట బుద్ధితో బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తూ తద్వారా బీసీ రిజర్వేషన్లను తగ్గించవచ్చనే కుట్రకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేసామని చెప్పుకోవడానికి మాత్రమే ఈ నివేదికను బహిర్గతం చేశారన్నారు. బీసీ కులగణన నివేదిక బాధ్యతను పొన్నం ప్రభాకర్ లాంటి బీసీ నాయకులకు ఇవ్వకుండా అగ్ర కులస్తుడైన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎలా ఇస్తారన్నారని ప్రశ్నించారు. బీసీల కులగణనలో ముస్లిం మతస్తులను ఎలా చేరుస్తారన్నారు. క్రైస్తవులు, అగ్రకులాల్లోని ఈ బీసీలు బీసీ కుల గణనలో ఎందుకు చేర్చలేదన్నారు. ఇది ముమ్మాటికి




రాష్ట్రంలోని బీసీ వర్గాలను రాజ్యాధికారానికి దూరం చేసే కుట్రలో భాగంగా పకడ్బందీ వ్యూహంతో కాంగ్రెస్ ఆడిన కపట నాటకమన్నారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదవాడికి అండగా నిలిచిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షలకు పెంచిందన్నారు. సూక్ష్మ లఘు పరిశ్రమలకు 10 కోట్ల వరకు రుణాలు పెంపుదల చేసినట్లు తెలిపారు. సామాన్యుల కొనుగోలు శక్తిని పెంచే దిశవైపుగా 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించినట్లు తెలిపారు.దేశంలో మొట్టమొదటిసారిగా జాతీయ బీసీ కమిషన్ ను ఏర్పాటుచేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాన్నిదన్నారు. చట్టసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ వైపుగా అడుగులు వేసింది కూడా తమ ప్రభుత్వమే అన్నారు. సమీప భవిష్యత్తులో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన వైపు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలు బీసీలను అడుగడుగున వంచించాయన్నారు. బీసీలు రాబోవు ఎన్నికల్లో ఇరుపార్టిలకు బుద్ధి చెప్పే విధంగా సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో భాజపా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అచ్చుగట్ల అంజయ్య, నాయకులు నంబిరాజు, కౌకుంట్ల ఆంజనేయులు, పిల్లి సూర్యనారాయణ, శ్రీకృష్ణ, నీరంజన్, మఠం మయుర్నాథ్, జెట్టం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో

# రోహిత్ శర్మ

### ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై నిర్ణయం

## సమయం కావాలని బోర్డును కోరిన రోహిత్

భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక రిటైర్మెంట్ పై తన నిర్ణయం ప్రకటించనున్నట్లు సమాచారం. రిటైర్మెంట్ కాకపోయినప్పటికీ, జట్టు కెప్టెన్సీ విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇప్పటికే బోర్డు ఈ దిశగా సంకేతాలు రోహిత్ కు పంపినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టును ప్రకటించన నేపథ్యంలో ఈ విషయాలపై చర్చ జరిగినట్లు బోర్డు వర్గాల సమాచారం. తన ఫ్యూచర్ ప్లాన్ల గురించి మరింత సమయం కావాలని రోహిత్ కోరగా, బోర్డు దానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. వెటరన్లు రోహిత్, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారు. ఇప్పటికే టీ20ల నుంచి వీరు ముగ్గురు వైదొలిగారు. 2027 వన్డే ప్రపంచకప్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జట్టును రూపొందించాలని బీసీసీఐ కృత నిశ్చయంతో ఉంది. దీంతో రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికను త్వరగా తేలిస్తే, బోర్డు త్వరగా నిర్ణయం తేల్చుకునే అవకాశముంది. ఇక రోహిత్ వారసునిగా చాలామంది పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందరికంటే మిన్నగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను రెండు ఫార్మాట్లలోనూ కెప్టెన్ గా చేయాలని భావించినా అతని ఫిట్ నెస్ లెవల్ జట్టును ఆందోళన పరుస్తోంది. ఐదు టెస్టుల సిరీస్ లాంటి సుదీర్ఘ టోర్నీకి తను నాయకత్వం వహించగలడా..? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో బోర్డు మరిన్ని ప్రత్యామ్నాయాలపై ఫోకస్ పెట్టింది. బుమ్రా తర్వాత బోర్డు యువ ప్లేయర్ శుభమాన్ గిల్ పేరును పరిశీలిస్తోంది. అయితే అతడి ఫామ్ కలవరపరుస్తోంది. ఇటీవల ఆస్ట్రేలియా టూర్లో రీ ఎంట్రీ ఇచ్చిన గిల్ ఘోరంగా విఫలమయ్యాడు. తనను తాను నిరూపించుకున్నట్లయితేనే కెప్టెన్సీ దక్కే అవకాశముంది. గిల్ తర్వాత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్, కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ పై బోర్డు ఫోకస్ పెట్టింది. జైస్వాల్ వన్డేల్లో నిరూపించుకోవాల్సి ఉంది. టెస్టుల్లో ఇప్పటికే తన సత్తా చాటాడు. రోహిత్ రిటైర్ అయితే, అతని వారసుడిగా వన్డేల్లో జైస్వాల్ ఆడుతాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో యుక్త వయసులోనే పగ్గాలు అప్పగించి, బోర్డు సాహసం చేస్తుందా అనేది చూడాలి. ఇక పంత్.. నిలకడలేమి అతనికి మైనస్ గా మారే అవకాశముంది.


# రోహిత్, కోహ్లీపైనే అందరి దృష్టి



భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్

- ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ లో రానించేనా?
- తొలి వన్డేలో కీలక మార్పులు!
- కులదీప్ తుదిజట్టులో చోటు దక్కేనా?
- ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ నుంచి బుమ్రా ఔట్
- నేడు నాగ్‌పూర్ వేదికగా తొలివన్డే

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా భావిస్తున్న భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య తొలివన్డే గురువారం నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన టీమ్ ఇండియా వన్డేల్లో కూడా అదే ఆధిపత్యం చలాయించాలని కోరుకుంటోంది. అయితే టీ20ల కంటే భిన్నమైన బ్యాటింగ్ లైనప్‌తో వన్డేల్లో భారత జట్టు బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఆటగాళ్ల ఫామ్, ఫిటినెస్‌పై ఈ సిరీస్ ద్వారా టీమ్‌మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే ఈ సిరీస్‌లో అందరి దృష్టి నెలకొంది. గత నెలలో జరిగిన రంజీ ట్రోఫీలో కూడా ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విఫలమయ్యారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, రోహిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మాత్రమే వీరిద్దరూ ఆడారు. అందులో రోహిత్ రెండు అర్థశతకాలు నమోదు చేయగా, కోహ్లీ విఫలమయ్యాడు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఇప్పటికే టీ20ల నుంచి రిటైరైన రోహిత్, కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తమ వన్డే భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శుభమన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ మధ్య పోటీ నెలకొంది. పంత్ గైర్హాజరీలో 2023 వరల్డ్‌కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. మిడిల్ ఆర్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం కోసం రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ మధ్య పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని వన్డే జట్టులో కూడా చేర్చారు. కులదీప్, వరుణ్ చక్రవర్తి ఇద్దరిలో ఒకరికే తుదిజట్టులో చోటు దక్కవచ్చు. ఇక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు. బ్యాటింగ్ విభాగాన్ని పరిశీలిస్తే టీ20 సిరీస్ ఆడిన భారత జట్టుకు వన్డేల్లో ఆడనున్న భారత జట్టుకు అనేక మార్పులు ఉ ండగా, ఇంగ్లాండ్ మాత్రం ఒక్క జో రూట్ మినహా టీ20ల్లో ఆడిన బ్యాటర్లతోనే బరిలోకి దిగనుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా, నవంబర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ల్లో ఇంగ్లాండ్ ఓటమిపాలైంది. వికెట్ కీపర్ జేమీ స్మిత్ గాయం కారణంగా తొలి రెండు వన్డేలకు దూరం కానున్నాడు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు మ్యాచ్ ఆరంభం కానుంది. వెన్ను నొప్పికి గురైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇక అతడి ప్లేసులో ఇంగ్లాండ్‌తో 5 టీ20ల సిరీస్‌లు అద్భుతంగా రాణించిన.. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు. ఈ మేరకు వరుణ్ చక్రవర్తిని భారత జట్టులోకి చేరుస్తూ బీసీసీఐ అధికారిక ప్రకటన చేసింది.వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న బుమ్రా.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ఫోకస్ చేసింది. మరో వారం రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం తుది జట్టును బీసీసీఐ.. ఐసీసీకి అందజేయాల్సి ఉ ంది. మరి అప్పటిలోపైనా.. బుమ్రా అందుబాటులోకి వస్తాడా? లేడా? అన్నది ఉ త్కంఠగా మారింది.ఇక ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన 5 మ్యాచుల టీ20 సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఏకంగా 9.85 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ముఖ్యంగా రాజ్‌కోట్ టీ20లో ఐదు వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. దీంతో అతడిని వన్డే సిరీస్‌కు కూడా ఎంపిక చేశారు. ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఈనెల 6న నాగ్‌పూర్ వేదికగా జరగనుంది. ఇప్పటికే భారత జట్టు నాగ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ ప్రారంభించింది.



# టీ20ల్లో రషీద్ ఖాన్ నయా ప్రపంచ రికార్డు

### 632 వికెట్లు పడగొట్టిన పిన్న వయస్కుడు



ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న %వాూ%20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరఫున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమస్టిక్ క్రికెట్‌తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు. "పదేళ్ల ముందు నేను ఈ రికార్డును సాధిస్తానని అస్సలు అనుకోలేదు. టేబుల్‌లో టాపర్‌గా నిలిచినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. డీజే (డ్వేన్ బ్రావో) టీ20ల్లో అత్యుత్తమ బౌలర్. తనను అధిగమించడాన్ని నేను ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. మున్ముందూ కూడా ఇలానే కొనసాగేందుకు నేను ప్రయత్నిస్తాను" అని రషీద్ మ్యాచ్ తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అఫ్గానిస్థాన్ జట్టులో కీలక ప్లేయర్‌గా రాణిస్తున్న రషీద్‌కు ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత్‌లోనూ ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రషీద్ ఖాన్ గత 9ఏళ్లుగా తమ టీమ్‌కు ఎన్నో గొప్ప విజయాలను అందించాడు. ముఖ్యంగా తెలుగులోనూ మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నాడు. ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇతడు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ పెళ్లి వేడుకకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు మహమ్మద్ నబీ, ముజీబ్ అర్ రెహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ తదితరులు హాజరయ్యారు.

# పోప్, నువ్వు ప్రార్థన మొదలు పెట్టుకో

### కోహ్లీని దారుణంగా ట్రోల్ చేసిన ప్యాట్ కమిన్స్!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఫామ్ లో లేడన్న సంగతి తెలిసిందే. పరుగులు చేయలేక ఇబ్బంది పడుతున్నాడు. రీసెంట్ గా ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలోనూ నిరాశపరిచాడు. అయితే సాధారణంగా ఆస్ట్రేలియాతో సిరీస్ అంటే ప్రతీసారి రెచ్చిపోయి ఆడుతుంటాడు కోహ్లీ. కానీ ఈ సారి మాత్రం విఫలమైపోయాడు. ఈ నేపథ్యంలో తాజాగా విరాట్ ను ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ టీజ్ చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఓ యాడ్ ను షూట్ చేశారు. అందులో కమిన్స్ షేవింగ్ చేసుకుంటూ అద్దంలో తనని తాను చూసుకుంటూ కనిపించాడు. ఇదే సమయంలో పలువురు స్టార్ ప్లేయర్లనూ టీజ్ చేశాడు. బెన్ స్టోక్స్, క్వింటన్ డికాక్,




పోప్, కోహ్లీపై సరదాగా సైటర్లు వేశాడు. 'హాయ్ కోహ్లీ.. నువ్వు ఇలా నెమ్మదిగా ఆడటం ఇప్పటి వరకు చూడలేదు. చాలా నెమ్మదిగా ఆడావు'.. 'పోప్, నువ్వు ప్రార్థన మొదలు పెట్టుకో' అంటూ కామెడీ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియోనే నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతోంది. గతంలో అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా నిర్వహించిన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ లో స్లోవర్ షార్టెస్ట్ డెలివరీతో ఔట్ చేశాడు. ఈ పోరులో 63 బంతులు ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ 54 పరుగులు మాత్రమే చేశాడు. అలానే ఈ మ్యాచ్ లో 10 ఓవర్లు వేసిన కమిన్స్.. 34 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. పలు వ్యక్తిగత కారణాలతో లంక పర్యటనకు దూరమైన ప్యాట్ కమిన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా అందుబాటులో ఉండడని తెలుస్తోంది. అతడు చీలమండ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. ఒకవేళ కమిన్స్ ఈ ట్రోఫీ ఆడకపోతే స్టీవ్ స్మిత్ లేదా ట్రావిస్ హెడ్‌లో ఒకరు కెప్టెన్ గా వ్యవహరించే అవకాశముంది.

# రాహుల్ ద్రవిడ్ కారుకు రోడ్డు ప్రమాదం..

### గూడ్స్‌ను ఆటో ఢీ కొన్న కారు

టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తోన్న కారు, ఓ గూడ్స్ ఆటో ఢీ కొన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల.. ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోలో.. రోడ్డుపై ఆటో డ్రైవర్‌తో ద్రవిడ్ వాగ్వాదానికి దిగడం కనిపిస్తోంది. ఇది చిన్న ప్రమాదమే కావడంతో క్రికెట్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదానికి కారణం.. ద్రవిడ్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా లేదా ఆటో డ్రైవర్ డ్రైవింగ్ నిర్లక్ష్యమా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.



బెంగళూరులోని బిజీ ఏరియా కన్నింఘమ్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ లో ఆటో డ్రైవర్ వెనక నుంచి స్పీడ్ గా వచ్చి ఢీ కొట్టాడని, ద్రవిడ్ చెప్పినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి 11 సెకన్ల వీడియో వైరల్ గా మారింది. వీడియోలో.. ద్రవిడ్ కారులో నుంచి దిగి.. తన కారుకు జరిగిన డ్యామేజ్ ను పరిశీలించి, అనంతరం డ్రైవర్ ను కన్నడ భాషలో ప్రశ్నిస్తున్నట్లుగా కనిపించింది. డ్రైవర్.. యాక్సిడెంట్ ఎలా చోటు చేసుకుందో వివరిస్తున్నట్లుగా కూడా ఈ వీడియోలో ఉంది. హై గ్రౌండ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జురిడిక్షన్ లో ఈ యాక్సిడెంట్ చోటు చేసుకుంది. కానీ ఇంకా దీనిపై అఫీషియల్ గా కంప్లైంట్ రిజిస్టర్ కాలేదని తెలిసింది. ప్రస్తుతానికి ద్రవిడ్ ఆటో డ్రైవర్ కాంటాక్ట్ నెంబర్ తీసుకుని, అక్కడి నుంచి వెళ్లిపోయారట. గతంలో (2018లో) రాహుల్ ద్రవిడ్, బెంగళూరుకు చెందిన ఓ సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు సంస్థ తనను రూ.4 కోట్ల రూపాయల మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ పలువురు స్పోర్ట్స్ పరన్స్ తో పాటు ఇతర సెలబ్రిటీలను మోసం చేసినట్లు వార్తలు రాగా.. వారిలో రాహులే మొదటగా బయటకు వచ్చి తాను మోసపోయినట్లు కంప్లైంట్ ఇచ్చినట్లు ఉంది.



# ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్‌కు అభిషేక్

### జెట్ స్పీడ్‌లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్లాడు

ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్, 829 పాయింట్లతో ఈ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్‌లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉ ండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్‌కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్‌లో వెస్టిండీస్ బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్‌లో ఉ న్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్ రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్‌లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో కేవలం ఇద్దరు టీమ్‌ఇండియా బ్యాటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. యశస్వి జైస్వాల్ 847 పాయింట్లతో నాలుగో ప్లేస్‌ను సాధించగా, 739 పాయింట్లతో రిషభ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.




## W/O అనిర్వేష్ చిత్ర బృందాన్ని అభినందించిన
# హీరో అల్లరి నరేష్

గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్ , కిరీటి , సాయి ప్రసన్న ,సాయి కిరణ్ , నజియా ఖాన్ , అద్వైత చౌదరి తదితరులు నటించిన W/O అనిర్వేష్ చిత్రం యొక్క కొన్ని సన్నివేశాలను చూసి దర్శకుడు గంగ సప్తశిఖర ను ప్రశంసించారు హీరో అల్లరి నరేష్. కొత్త తరహా స్క్రీన్ ప్లే తో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించింది సీనియర్ రైటర్ బాబీ కె ఎస్ ఆర్. ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు త్వరలో చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం చేకూర్చుతుందని అల్లరి నరేష్ అన్నారు. సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసిందని, వి ఆర్ కె నాయుడు కెమెరామెన్ గా తన ప్రతిభను చూపించారని కొని ఆడారు చిత్ర దర్శకుడు గంగ సప్తశిఖర. ఈ చిత్రాన్ని. ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.

## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

# 'తండేల్' నా కెరీర్ లో బిగ్గెస్ట్ మూవీ

- ఆడియన్స్ కి సరికొత్త ఎమోషనల్ హై ఇస్తుంది
- డెఫినెట్గా మ్యాజిక్ క్రియేట్ చేస్తుంది
- యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా హీరో అక్కినేని నాగచైతన్య విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాలు పంచుకున్నారు.

**'తండేల్' సినిమాపై ఆడియన్స్ లో చాలా అంచనాలు వున్నాయి. మీలో ఎలాంటి ఎక్సయిట్మెంట్ వుంది ?**

– నా కెరీర్ లో బిగ్గెస్ట్ ప్రొడక్షన్, హై బడ్జెట్ మూవీ. క్యారెక్టర్, స్టోరీ అన్ని రకాలుగా బిగ్ స్పాన్ వున్న సినిమా ఇది. చాలా ఎక్సయిట్మెంట్ వుంది. ఆల్రెడీ సినిమా చూశాం. చాలా కాన్ఫిడెంట్ గా వున్నాం. సెకండ్ హాఫ్ అయితే యునానిమాస్ గా చాలా బాగా చెప్పారు. నాకు కూడా ఎమోషనల్ హై ఇచ్చింది. చివరి ముఫ్ఫై నిమిషాలు వెరీ సాటిస్ఫాక్షన్. క్లైమాక్స్ గ్రేట్ ఎమోషనల్ హై ఇస్తుంది.

**'తండేల్' కథ ఎలా వచ్చింది ?**

దూత సమయంలో ఈ కథ విన్నాను. వాసు గారు గీత ఆర్ట్స్ లో ఈ కథని హోల్డ్ చేశారని తెలిసింది. డెవలప్ చేసి మంచి సేఫ్ వస్తే చెప్పమన్నాను. నేను మొదట విన్నప్పుడు ఒక డాక్యుమెంటరీ లా వుంది. సినిమాటిక్ లాంగ్వేజ్ లోకి తీసుకురావడానికి వర్క్ చేయాలి. అలా వర్క్ చేసిన తర్వాత అద్భుతంగా వచ్చింది.

**శ్రీకాకుళం వెళ్లి అక్కడి వారిని కలవడం ఎలా అనిపించింది ?**

–ఈ కథ మొదట ఓ ఐడియాగా చెప్పారు. పాత్రకు తగ్గట్టుగా మారాలంటే వాళ్ళ లైఫ్ స్టయిల్ తెలుసుకోవాలి. అలా తెలుసుకోవడానికి వాళ్ళని నేరుగా కలవాలని వెళ్లాం. మొత్తం హోం వర్క్ చేశాక నేను చేయగలనని కన్విన్స్ అయిన తర్వాత జర్నీ మొదలైయింది.

**మీరు ఈ సినిమాకి ప్రాణం పెట్టి వర్క్ చేశారని బన్నీ వాసు గారు చెప్పారు. యాక్టర్ గా నెక్స్ట్ లెవల్ కి వెళ్తారని అంటున్నారు ?**

–ప్రతి సినిమాతో ఇంకా బెటర్ అవ్వాలని ప్రతి యాక్టర్ కి వుంటుంది. అయితే ఈ కథ రియల్ లైఫ్ క్యారెక్టర్ దొరికింది కాబట్టి ఇంకా మోటివేట్ అయ్యాను. యాక్టర్ గా నెక్స్ట్ స్టెప్ వెళ్ళే అవకాశం ఈ సినిమాలో కనిపించింది. దాదాపు ఎనిమిది నెలలు స్క్రిప్ట్, నా ట్రాన్స్ ఫర్మేషన్ మీదే వున్నాను. శ్రీకాకుళం యాస గురించి ట్యూషన్ తీసుకున్నాను. యాస రియల్లీ ఛాలెంజింగ్ గా అనిపించింది.

**రాజు పాత్రని ఎంచుకోవడానికి కారణం ?**

నాకు ఎప్పటి నుంచో రియల్ లైఫ్ స్టోరీస్ ఆధారంగా సినిమా చేయాలని వుండేది. పైగా ఇది మన తెలుగోళ్ళ కథ. ఇది నాకు స్ఫూర్తిని ఇచ్చింది. రూటెడ్ గా వుండే కథలు చేయడానికి ఇష్టపడతాను.

**డైరెక్టర్ చందూ గురించి ?**

–చందుతో నాకు ఇది మూడో సినిమా. తనతో ట్రావెల్ అవ్వడం ఇష్టం. నన్ను కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తాడు. నా కోసమే ఆలోచిస్తుంటాడు. ఈ సినిమా కమర్షియల్ గా తీసుకురావడానికి చాలా కష్టపడ్డాడు.

**ఇందులో ప్రేమకథకి ఎంత స్కోప్ వుంటుంది ?**

'తండేల్' అవుట్ అండ్ అవుట్ లవ్ స్టోరీ. లవ్ స్టోరీ వెనుక మిగతా లేయర్స్ వుంటాయి.

**'తండేల్' మీనింగ్ ఏమిటి ?**

శ్రీకాకుళం నుంచి గుజరాత్ వెళ్లి అక్కడ బోట్స్ ని లీజ్ కి తీసుకొని ఫిషింగ్ చేసుకొని అక్కడే అమ్మి తిరిగివస్తారు. 'తండేల్' అంటే లీడర్. ఇది గుజరాతీ వర్డ్. సినిమాని దాదాపు సముద్రంలో షూట్ చేశాం. రియల్ లొకేషన్ లో షూట్ చేయడం పెర్ఫార్మెన్స్ కి కూడా ప్లస్ అవుతుంది. జైల్ ఎపిసోడ్స్ చాలా ఎమోషనల్ గా వుంటాయి.

**మళ్ళీ గీత ఆర్ట్స్ లో చేస్తున్నారు, 100 పెర్సెంట్ లవ్ మ్యాజిక్ రిపీట్ అవుతుందా ?**

–అవుతుంది. ఒక యాక్టర్ గా మంచి దారి చూపిస్తుందని భావిస్తున్నాను. గీత ఆర్ట్స్ లో మళ్ళీ చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. యాక్టర్ కి మంచి రిలీజ్ ఇస్తారు. వాళ్ళ ప్రోడక్ట్ బావుంటుంది. ఈ కథ గీత ఆర్ట్స్ దగ్గర వుండటం నాకు డబుల్ బొనంజా.

**సాయి పల్లవి గురించి ?**

–పల్లవి ఫెంటాస్టిక్ యాక్టర్. పల్లవితో యాక్ట్ చేయడం ఇష్టం. తనలో మంచి పాజిటివ్ ఎనర్జీ వుంటుంది. క్యారెక్టర్ ని డీప్ గా అర్ధం చేసుకుంటుంది. ఒక ఆర్టిస్ట్ అలా వున్నప్పుడు మన పెర్ఫార్మెన్స్ కూడా ఎన్ హ్యాన్స్ అవుతుంది.

**దేవిశ్రీ మ్యూజిక్ గురించి ?**

–దేవి ఇచ్చిన బుజ్జితల్లి పాట సినిమాని గ్రౌండ్ లెవల్ లోకి తీసుకెళ్ళిపోయింది. పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. దేవితో వర్క్ చేయడం ఎప్పుడూ ఆనందంగా వుంటుంది. తనతో చేసిన ప్రతి సినిమా ఆడియో సూపర్ హిట్.

**లవ్ స్టోరీతో పాటు సర్వైవల్ డ్రామా చేయడం ఎలా అనిపించింది ?**

–చాలా ఛాలెంజింగ్. ఇందులో ఒక లవ్ స్టోరీ వుంది. అలాగే మాస్ ఎలిమెంట్స్ కూడా వున్నాయి. చాలా ఇన్స్పైరింగ్ గా అనిపించింది. ప్రతి హానెస్ట్ లవ్ స్టోరీలో ఒక పెయిన్ వుంటుంది. ఇందులో ఆ పెయిన్ ని బాగా ప్రజెంట్ చేశాం. ఎమోషనల్ హై చాలా కొత్తగా వుంటుంది. ఒక యాక్టర్ గా చాలా తృప్తిని ఇచ్చిన సినిమా ఇది.

**ఆమీర్ ఖాన్ గారి రియాక్షన్ ఏమిటి ?**

–ఆమీర్ గారికి ట్రైలర్ చాలా నచ్చింది. 7న వాళ్ళ అబ్బాయి సినిమా రిలీజ్ వున్నప్పటికీ ట్రైలర్ నచ్చి ఈవెంట్ కి వచ్చారు. అలాగే కార్తి గారు కూడా కంటెంట్ నచ్చే వచ్చారు.

**శామ్ దత్ విజువల్స్ గురించి ?**

–బ్యూటీఫుల్ విజువల్స్ ఇచ్చారు. విరూపాక్ష చూసి ఆయనతో వర్క్ చేయాలని అనుకున్నాను. లక్కీగా కుదిరింది, నెక్స్ట్ సినిమా కూడా ఇదే టీంతో వర్క్ చేయాలని వుంది.

**శివుని సాంగ్ గురించి ?**

–సాయి పల్లవితో డ్యాన్స్ చేయాలంటే కష్టపడాలి.(నవ్వుతూ) అయితే చాలా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేశాం. ఆ సాంగ్ థీమ్ కూడా శివ పార్వతుల లవ్ స్టోరీ మీద వుంటుంది. మా క్యారెక్టర్స్ కూడా సినిమాలో శివ పార్వతుల నుంచి స్ఫూర్తి పొంది డిజైన్ చేశారు. అందుకే ఆ సాంగ్ ఆ థీమ్ లో పెట్టారు.

**రియల్ లైఫ్ కథలు చేసినప్పుడు అవార్డ్స్ వచ్చే అవకాశం ఎక్కువ వుంటుంది.. ఈ సినిమా విషయంలో మీ అంచనాలు ఎలా వున్నాయి ?**

–నేను అవార్డ్స్ గురించి ఇంకా ఆలోచించలేదు. అయితే అరవింద్ గారు రిలీజ్ తర్వాత నేషనల్ అవార్డ్స్ కి పంపిస్తానని అన్నారు. నేను అయితే అంత వరకు ఆలోచించలేదు. ఆడియన్స్ ని అలరించడం నాకు మోస్ట్ ఇంపార్టెంట్. అరవింద్ గారితో నాకు చాలా మంచి బాండింగ్ వుంది. అరవింద్ గారు, వాసు, నేను ఎప్పటినుంచో ట్రావెల్ అవుతున్నాం.

**తండేల్ ఎలాంటి జ్ఞాపకాల్ని ఇచ్చింది ?**

–రియల్ లైఫ్ క్యారెక్టర్స్ ని కలిసినప్పుడు చాలా ఎమోషనల్ గా అనిపించింది. వాళ్లతో చాలా టైం స్పెండ్ చేశాను. వాళ్ళలో ఒక నిజాయితీ కనిపించింది. నిజాయితీ వున్నప్పుడు ఏదైనా సాధించగలం.

–షూటింగ్ సమయంలో చాలా విషయాలు జరిగాయి. ఒకసారి బోట్ కొలాప్స్ అయిపోయింది. కేరళకి వెళ్ళినప్పుడు అక్కడ కోస్ట్ గార్డ్ అరెస్ట్ చేసి కెమరామెన్ అందరినీ తీసుకెళ్ళారు. చాలా విషయాలు జరిగాయి.

**రాజు క్యారెక్టర్ గురించి చెప్పాలంటే ?**

–రాజు ఫైటర్. జైల్లో వునప్పుడు బాధని ఓర్చుకొని తన వారికోసం ఎలా పోరాటం చేశాడు ఎలా బయటికి వచ్చాడనేది చాలా గొప్పగా వుంటుంది. తన ప్రేమకథే తనకి బలాన్ని ఇస్తుంది.

ఆల్ ది బెస్ట్

–థాంక్ యూ



# వచ్చిన ప్రతీ అవకాశాన్నీ కావాలనుకోవడమే..

**ఓ దశలో శ్రీలీల స్పీడ్ చూసి అంతా నివ్వెర పోయారు. నాలుగు సినిమాలు సెట్స్‌పై తయారవుతోంటే, అందులో రెండు సినిమాల్లో శ్రీలీలే హీరోయిన్. మరో శ్రీదేవి అవుతుందని ఊహించారు. కానీ శ్రీలీలకు దిష్టి తగిలింది. వరుసగా ఫ్లాపులు వచ్చాయి. అవకాశాలు తగ్గాయి. అయితే 'పుష్ప 2'లో ఐటెమ్ గీతం తరవాత అనూహ్యంగా పుంచుకొంది. ఇప్పుడు మళ్లీ ఇదివరకటి స్పీడులోనే సినిమాలు ఒప్పుకొంటోంది.**

పారితోషికం కూడా పెంచుకొంటూ వెళ్తోంది. కానీ శ్రీలీల చేస్తున్న తప్పేంటంటే% కాల్షీట్లు అందుబాటులో ఉన్నాయో, లేదో చూడకుండా అడ్వాన్సులు అందేసుకొంటోంది. దాంతో డేట్ల విషయంలో క్లాష్ వస్తోంది. శ్రీలీల కోసం సినిమాలు ఆలస్యం అవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే శ్రీలీల చేతిలో ఉన్న సినిమాలు ఒకొక్కటిగా జారిపోయే ప్రమాదం ఉంది. రవితేజ 'మాస్ జాతర'లో శ్రీలీల కథానాయిక. అయితే ఇప్పుడు శ్రీలీల వల్ల ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతోంది. ఇప్పటి వరకూ 12 రోజుల పాటు కాల్షీట్లు ఇచ్చింది. మరో 20 రోజులైనా తన డేట్లు కావాలి. కానీ% శ్రీలీల ఓ తమిళ సినిమాకు బల్క్‌గా డేట్లు ఇచ్చేసింది. రవితేజ సినిమాకు ఏప్రిల్ లో ఇస్తానని అంటోందట. దాంతో శ్రీలీలని పక్కన పెట్టి మరో కథానాయికని తీసుకొందామనా అనే ఆలోచన చేస్తోంది చిత్రబృందం. అయితే ఇప్పటికే కొంత షూట్ జరిగింది. కథానాయికని పక్కన పెడితే, అవన్నీ మళ్లీ రీషూట్లు చేయాలి. అఖిల్ సినిమాలోనూ కథానాయికగా శ్రీలీలని ఎంచుకొన్నారు. కానీ అక్కడా కాల్షీట్ల ఇబ్బంది ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. దాంతో వాళ్లు కూడా మరో ఆప్షన్ వెదుకుతున్నట్టు తెలుస్తోంది.వచ్చిన ప్రతీ అవకాశాన్నీ కావాలనుకోవడం, పారితోషికం కోసం సినిమాలు ఒప్పేసుకోవడం వల్లే ఈసమస్య. ఇలాగైతే నిర్మాతలు ఇబ్బందుల్లో పడతారు. ఈ విషయాన్ని శ్రీలీల గమనిస్తే మంచిది.



# నూతన హీరో మారిశెట్టి అఖిల్ చిత్రం ప్రారంభం

హీరో కావాలన్న తన తనయుడు మారిశెట్టి అఖిల్ అభిరుచిని గమనించి, అతనిని హీరోగా పరిచయం చేసేందుకు పూనుకున్నారు అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయవేత్త, జిల్లా పరిషత్ చైర్మన్ మారిశెట్టి శ్రీకాంత్. మారిశెట్టి



అఖిల్ హీరోగా, భానుశ్రీ హీరోయిన్ గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె. టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై మారిశెట్టి శ్రీకాంత్. నిర్మించే నూతన చిత్రం చిత్రీకరణ మంగళవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయంలో ప్రారంభమైంది. టైటిల్ నిర్ణయించాల్సిన ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నిర్మాత నట్టి కుమార్ క్లాప్ నిచ్చిన అనంతరం మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ ఆంధ్ర ప్రదేశ్ కు తరలి రావాలని, షూటింగులు ఆంధ్ర ప్రదేశ్ లో చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఏదైతే ఆకాంక్షించారో అందుకు అనుగుణంగా చిన్న సినిమా నిర్మాతలు ఆంధ్ర ప్రదేశ్ కు తరలివచ్చి, షూటింగు లు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అలా వచ్చిన నిర్మాతలకు సింగిల్ విండో సిస్టంలో పర్మిషన్ లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా?. తెలియజేయాలని కోరుతున్నాను. టూరిజం లొకేషన్స్ ను మరింతగా అభివృద్ధి చేయాలి. పాడేరు, అరకు, విశాఖ వంటి తదితర లొకేషన్స్ లో షూటింగ్ లకు అనువైన లొకేషన్స్ ను గుర్తించి, వాటి అభివృద్ధితో పాటు నిర్మాతలకు అక్కడ షూటింగులు చేసుకునేందుకు సింగిల్ విండో సిస్టమ్ కింద త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి. చిన్న సినిమాల మనుగడకు తగిన చర్యలను తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు గారిని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని, ఐటీ మంత్రి నారా లోకేష్ గారిని, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ గారిని కోరుతున్నాను. అనకాపల్లి రాజకీయాలలో మంచి పేరున్న మారిశెట్టి శ్రీకాంత్ గారు తన కుమారుడి ఆసక్తిని గమనించి, సినిమా నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం" అని అన్నారు. నిర్మాత మారిశెట్టి శ్రీకాంత్. మాట్లాడుతూ, "ఈ చిత్రం చిత్రీకరణ ఈ చుట్టు పక్కల ఐదు రోజులపాటు జరుగుతుంది. ఇందులో భాగంగా ఒక పాట, ఒక ఫైట్ చిత్రీకరణ జరుపుతాం. ఆ తర్వాత హైదరాబాద్, విశాఖపట్నం, అరకు తదితర ప్రదేశాలలో షూటింగ్ చేస్తాం. హైదరాబాద్ లో పెట్టబోయే ప్రెస్ మీట్ లో మిగిలిన అన్ని విషయాలను వెల్లడిస్తాం" అని చెప్పారు. హీరో మారిశెట్టి అఖిల్ మాట్లాడుతూ, "మొదట్నుంచి నాకు సినిమా రంగమంటే ఎనలేని మక్కువ. హీరో కావాలన్న నా అభిరుచికి మా నాన్న గారు మద్దతు పలికారు. దాంతో నా నటనకు మెరుగులు దిద్దుకునేందుకు హైదరాబాద్ లోని అన్నపూర్ణా ఫిలిం యాక్టింగ్ స్కూల్ లో నటనలో శిక్షణ పొందాను. తప్పకుండా ఈ తొలి చిత్రం నా కెరీర్ ను మలుపు తిప్పుతుందని భావిస్తున్నాను" అని అన్నారు. దర్శకుడు శ్రీధన్ మాట్లాడుతూ, ప్రేమకథా చిత్రమిది, హారర్ , కామెడీ అంశాలతో వైవిధ్యంగా దీనిని మలచబోతున్నామని అన్నారు.



# 'బేబీ జాన్' ఓటీటీలో అందుబాటులోకి

కీర్తి సురేష్, వరుణ్ ధావన్, వామిక గబ్బి లీడ్ రోల్స్ పోషించిన రీసెంట్ బాలీవుడ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'బేబీ జాన్'. క్రిస్మస్ సందర్భంగా ఈ మూవీ 2024 డిసెంబర్ 25న థియేటర్లలోకి వచ్చింది. కలీస్ దర్శకత్వం వహించిన ఈ మూవీ భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చింది. కోలీవుడ్ హీరో విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'తేరి'కి రీమేక్ గా 'బేబీ జాన్'ను రూపొందించారు. కానీ ఈ మూవీ ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక ఎట్టకేలకు 'బేబీ జాన్' మూవీ ఓటీటీలో అడుగు పెట్టింది. కానీ ఓటీటీలో ఈ మూవీ చూడాలంటే కండిషన్స్ అప్లై అంటుంది సదరు ఓటీటీ ప్లాట్ఫామ్. 'బేబీ జాన్' మూవీ 42 రోజుల థియేట్రికల్ రన్ తర్వాత ఇప్పుడు ఓటీటీలో అడుగు పెట్టింది. ప్రస్తుతం ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. కానీ ఈ మూవీని చూడాలంటే కండిషన్స్ అప్లై అంటోంది ప్రైమ్ వీడియో. ఆ కండిషన్ ఏంటంటే ఈ మూవీ రెంట్ పద్ధతిలో అందుబాటులో ఉంది. కాబట్టి ఈ మూవీని చూడాలంటే రూ. 249 పే చేయాల్సిందే. మరి థియేటర్లలో పెద్దగా ఆడని ఈ సినిమాను, రెంట్ పే చేసి ఓటీటీలో చూడడానికి మూవీ లవర్స్ సిద్ధంగా ఉన్నారా? లేదంటే ఓటీటీలో ఫ్రీగా అందుబాటులోకి వచ్చే వరకు వెయిట్ చేస్తారా? అనేది తెలియాలంటే ఈ మూవీకి ఓటీటీలో వచ్చే రెస్పాన్స్ ని బట్టి తెలుస్తుంది. యాక్షన్ ప్యాక్డ్ మూవీ 'బేబీ జాన్'లో బాలీవుడ్ స్టార్ జాకీ ష్రాఫ్ విలన్ గా నటించారు. ఈ మూవీని నిర్మాతలు ప్రియా అట్లీ, మురాద్ ఖేతాని, జ్యోతి దేశ్‌పాండే ఎ ఫర్ ఆపిల్ స్టూడియోస్, సినీ1 స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించగా, థమన్ సంగీతం అందించారు. అయితే అందరి కంటే ఎక్కువగా ఈ మూవీ నిరాశపరిచింది మాత్రం కీర్తి సురేష్ నే అని చెప్పాలి. సౌత్ లో మహానటి అనే పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ ఫస్ట్ టైం 'బేబీ జాన్' సినిమాతో బాలీవుడ్లో అడుగు పెట్టింది. పైగా ఈ సినిమా కోసం గ్లామర్ గేట్లు కూడా ఎత్తేసింది. అంతేకాదు పెళ్లయిన వెంటనే ప్రమోషన్లకు హాజరైంది. ఇంత కష్టపడ్డప్పటికీ మొదటి మూవీనే డిజాస్టర్ టాక్ తో కీర్తి సురేష్ నిరాశ పరిచింది. 'బేబీ జాన్' రిజల్ట్ ను పక్కన పెట్టి, ప్రస్తుతం కీర్తి సురేష్ 'అక్క' అనే వెబ్ సిరీస్ లో మెయిన్ లీడ్ చేస్తోంది. ప్రముఖ డైరెక్టర్ ధర్మరాజ్ శెట్టి ఈ సిరీస్ కి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ హిందీ నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మిస్తోంది. సోమవారం ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇందులో కీర్తి సురేష్ తో పాటు రాధికా ఆప్టే కీలక పాత్ర పోషిస్తున్నారు. 1980ల కాలంలో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా పేట్రియాజం జానర్ లో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే 'అక్క' అనే ఈ వెబ్ సిరీస్ లో నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013,
Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756